జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ 21 శనివారం, నవంబర్ 2026 సంపుటి:16 సంచిక :289 వెల:రూ.1/- పేజీలు : 09

RNI No. TELTEL/2010/35558

Published from / NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

కాళ్లు మొక్కించుకునే సంస్కృతి నాది కాదు - కాళ్లు మొక్కించుకున్న దొరల అహంకారాన్ని

తరిమికొట్టిన సంస్కృతి నాది

మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డికి జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ఘాటు కౌంటర్

కాళ్లు మొక్కించుకున్న దొరల అహంకారాన్ని తరిమికొట్టిన సంస్కృతి నాది అని జిల్లా ఇంచార్జి మంత్రి దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు



గ్రంథాలయాలే ప్రభుత్వ ఉద్యోగ సాధనకు వేదికలు

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు

విద్యార్థులు, నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి:

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

గ్రంథాలయ మౌలిక వసతుల అభివృద్ధికి రూ.12 లక్షలు మంజూరు

కామారెడ్డి, ప్రతినిధి నవంబర్ 20 (ప్రజాజ్యోతి)

విద్యార్థులు, నిరుద్యోగ యువత తమ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలంటే గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న యువతకు గ్రంథాలయాలే గొప్ప వేదికలని, అక్కడ అందుబాటులో ఉన్న పుస్తకాలు, అధ్యయన



ఆర్థిక భరోసా కోసమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా

- కళ్యాణి గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రారంభం - ఆర్డీఓ రొడ్డ ప్రభాకర్

ఎల్లారెడ్డి, నవంబర్ -20(ప్రజా జ్యోతి)

ఆర్థికంగా వెనుకబడిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు సామాజిక భద్రతతో పాటు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం (ఐకేజేబీపీ)ను శుక్రవారం మండలంలోని కళ్యాణి గ్రామంలో ప్రారంభ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీఓ ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్డీఓ ప్రభాకర్ మాట్లాడుతూ, కుటుంబానికి అండగా నిలిచే ప్రధాన సంపాదనపరుడు అనుకోని పరిస్థితుల్లో మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ఈ పథకం భరోసా కల్పిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నమోదు ప్రక్రియలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.అనంతరం మండల స్పెషల్ అధికారి ఎంపీడీఓ తాహెరా బేగం మాట్లాడుతూ, అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి గ్రామంలోని రేషన్ కార్డు ఉన్న కుటుంబాలతో పాటు రేషన్ కార్డు లేని కుటుంబాలు సైతం ఆధార్ ఓటీపీ ద్వారా కొత్తగా నమోదు చేసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు జిరాక్స్, కుటుంబ సభ్యుల వివరాలు, నామినీ వివరాలతో శిబిరాలకు హాజరుకావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తాహెరా బేగం, సర్పంచ్ సూడ నవ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, సొసైటీ చైర్మన్లు నాగం గంగారాం గోపికృష్ణ, జైపాల్ రెడ్డి, భాస్కర్, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





డిసెంబర్ 1 నుంచి ఉచిత సన్నబియ్యం పంపిణీ

ఒక్కో యూనిట్‌కు 6 కిలోల చొప్పున బియ్యం..

15వ తేదీ వరకు పంపిణీ

కామారెడ్డి రూరల్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి)



కామారెడ్డి మండల పరిధిలో రేషన్ కార్డుదారులకు డిసెంబర్ 1వ తేదీ నుంచి ఉచిత సన్నబియ్యం పంపిణీ ప్రారంభం కానుంది. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఒక్కో యూనిట్‌కు 6 కిలోల చొప్పున సన్నబియ్యాన్ని ఉచితంగా అందించనున్నారు. అంత్యోదయ కార్డుదారులకు 35 కిలోలు, అన్నపూర్ణ కార్డుదారులకు 10 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేయనున్నారు.

15వ తేదీలోపు బియ్యం తీసుకోవాలి

ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మాత్రమే రేషన్ బియ్యం పంపిణీ చేయనున్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు. నిర్ణీత గడువులోగా కార్డుదారులు తమకు కేటాయించిన రేషన్ దుకాణాల ద్వారా బియ్యం తీసుకోవాలని సూచించారు. అయితే ఈ నెలలో డిసెంబర్ నెలకు మాత్రమే ఈ విధమైన పంపిణీ షెడ్యూల్‌ను కేటాయించినట్లు అధికారులు స్పష్టం చేశారు. రేషన్ కార్డుదారులు ఈ విషయాన్ని గమనించి నిర్ణీత సమయంలో బియ్యం పొందాలని పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు.

అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు.

- బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి.

రెంజల్, నవంబర్ 20(ప్రజాజ్యోతి):

అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పించి సామాజిక భద్రత అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్షమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు.రెంజల్ మండల కేంద్రంలో నూతనంగా మంజూరు అయినా చేయూత పింఛన్లు మరియు ఇందిరమ్మ ఇండ్ల ధ్రువ పత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ తెలంగాణలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని అమలులోకి తెచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, ఇప్పటికే ప్రతి నియోజకవర్గానికి 5,500 ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు.రైతులకు రూ.23 వేల కోట్ల మేర పంట రుణమాఫీ చేశామని పేర్కొన్నారు.

మిగతా 2 లో



వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 20

లింగంపేట మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే సురేందర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకుకల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు.రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.



మిగతా 2 లో

ముప్కాల్‌లో ఘనంగా చేయూత పెన్షన్ల పంపిణీ

లబ్ధిదారులకు పెన్షన్ మంజూరీ పత్రాలు అందజేసిన జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క

బాల్కొండ నియోజకవర్గ మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.21.91 కోట్ల రుణాలు పంపిణీ

పాల్గొన్న ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, కలెక్టర్ ఇలా త్రిపాఠి

ముప్కాల్ (ప్రజాజ్యోతి) నవంబర్ 20 :

నిజామాబాద్, నవంబర్ 20 : ముప్కాల్ మండల కేంద్రంలోని మణికంఠ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై కొత్తగా మంజూరైన చేయూత పెన్షన్ల లబ్ధిదారులకు పెన్షన్ మంజూరీ పత్రాలను అందజేశారు. అదేవిధంగా బాల్కొండ నియోజకవర్గంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.21.91 కోట్ల విలువైన రుణాలను చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఆర్డీఓ సాయన్న తదితరులు పాల్గొన్నారు.



మిగతా 2 లో

మొదటిపేజీ తరువాయి

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలి పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 20

లింగంపేట మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే సురేందర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకుకల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు.రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించి, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు.రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం రైతులకు మద్దతు ధర చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నేతలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు



మొదటిపేజీ తరువాయి

అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు.
- బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి.

రెంజల్, నవంబర్ 20(ప్రజాజ్యోతి):

అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పించి సామాజిక భద్రత అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్షమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు.రెంజల్ మండల కేంద్రంలో నూతనంగా మంజూరు అయినా చేయూత పింఛన్లు మరియు ఇందిరమ్మ ఇండ్ల ధ్రువ పత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని అమలులోకి తెచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, ఇప్పటికే ప్రతి నియోజకవర్గానికి 5,500 ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు.రైతులకు రూ.23 వేల కోట్ల మేర పంట రుణమాఫీ చేశామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పిస్తూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు.పార్టీలకు అతీతంగా పేదల సంక్షేమమే పరమావధిగా అన్ని ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. . ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్బయిన్ హందన్, ఎంపిడిఓ వారణాసి కమలాకర్, కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్, సొసైటీ చైర్మన్లు జావిదోద్దిన్, సాయిరెడ్డి, సర్పంచులు తిరుపతి లలితబుజ్జి, లచ్చావార్ సుహాసినినితిన్, మాదవిసాయిలు, సుమలతరాజు, మల్లేష్, ధనురి నర్సవ్వ అబ్బయ్య,అనితనరేష్,ధనుంజయ్,జుబేరోద్దిన్,మల్లేష్,తెలంగాణ శంకర్, యోగేష్, భానుచందర్,ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

కాళ్లు మొక్కించుకునే సంస్కృతి నాది కాదు కాళ్లు మొక్కించుకున్న దొరల అహంకారాన్ని తరిమికొట్టిన సంస్కృతి నాది

మొదటిపేజీ తరువాయి

ముప్కాల్,(ప్రజా జ్యోతి) నవంబర్ 20

బాల్కొండ నియోజకవర్గంలోని ముప్కాల్ మండల కేంద్రంలో నిర్వహించిన నూతన పెన్షన్ల మంజూరు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి వ్యాఖ్యలకు ఘాటుగా సమాధానమిచ్చారు.

ప్రశాంత్ రెడ్డి.. నన్ను సిగ్గులేదా అని అనడానికి నీకు నోరు ఎలా వచ్చింది

ఆదివాసీ గిరిజన తెగలో పుట్టి, ప్రజల ఆశీర్వాదంతో రాజకీయాల్లో ఎదిగి, రాష్ట్ర మంత్రిగా, నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాను. ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం. మహిళలకు బ్యాంకు రుణాలు ఇప్పించడం, స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడం, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించడం, అర్హులైన మహిళలకు సంక్షేమ పథకాలు అందించడం నా బాధ్యతగా అవి చేయడం నా తప్పా.రాష్ట్రంలో వచ్చిన మొత్తం పెన్షన్లలో 3.50 లక్షల మంది మహిళలకు పెన్షన్లు అందించే కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం నాకు తప్పా.

కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీలొ భాగస్వామ్యం అవడం నా తప్పా.

పేదల కష్టాలు తీర్చడం, మహిళల జీవితాల్లో వెలుగులు నింపడం, గిరిజనులు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవడం తప్ప నేను చేసిన తప్పేంటి? ప్రజలకు సేవ చేయడమే నా నేరమా? అని ప్రశాంత్ రెడ్డిని సీతక్క ప్రశ్నించారు. ఒక మహిళగా, గిరిజన బిడ్డగా నేను ఎదుర్కొన్న కష్టాలు నాకు తెలుసు. అట్టడుగు స్థాయి నుంచి ఎదిగి రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నేను మహిళల ఆత్మగౌరవానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తాను. రాజకీయ విమర్శలు చేయాలంటే అభివృద్ధి, ప్రజా సమస్యలు, పాలన గురించి మాట్లాడాలి కానీ మహిళలను కించపరిచేలా మాట్లాడటం సరైన పద్ధతి కాదు.నాపై వ్యక్తిగత విమర్శలు చేసే ముందు ప్రశాంత్ రెడ్డి తన రాజకీయ చరిత్రను ఒకసారి పరిశీలించుకోవాలి. మొన్నటికి మొన్న కేసీఆర్ కుటుంబానికి చెందిన బిడ్డే ప్రశాంత్ రెడ్డి తీరుపై విమర్శలు చేసింది. సొంత రాజకీయ వర్గాల నుంచే విమర్శలు ఎదుర్కొంటున్న ఆయన ఇతరులకు సంస్కారం గురించి నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని సీతక్క వ్యాఖ్యానించారు.

ఆడబిడ్డల ఆత్మగౌరవం జోలికి వస్తే సహించేది లేదు

నిజామాబాద్ జిల్లా ప్రజలు తనకు ఇచ్చిన గౌరవం, బాధ్యతను నిలబెట్టుకుంటూ పనిచేస్తానని సీతక్క తెలిపారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించే వారికి ప్రజలే తగిన సమాధానం చెబుతారు. నా జోలికి వచ్చినా, ఆడబిడ్డల జోలికి వచ్చినా ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

బాల్కొండ రైతులకు రూ.100 కోట్ల ఎత్తిపోతల పథకం!

రాజకీయ విమర్శలకు మాత్రమే పరిమితం కాకుండా బాల్కొండ నియోజకవర్గ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీతక్క ప్రకటించారు.ఎస్సార్ఎస్పీ వరద కాలువ నుంచి భీమ్‌గల్, వేల్పూర్, మోర్తాడ్ మండలాల రైతులకు సాగునీరు అందించేందుకు సుమారు రూ.100 కోట్ల వ్యయంతో ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పథకం కార్యరూపం దాల్చితే ఆయా మండలాల్లోని రైతులకు సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.





అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందిస్తాం

సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవారికి అందాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం పెన్షన్లు పొందుతున్న వారితో పాటు అర్హత ఉన్నప్పటికీ వివిధ కారణాలతో పెన్షన్లు పొందలేకపోతున్న వారికి కూడా దశలవారీగా న్యాయం చేస్తామని తెలిపారు. పేదల సంక్షేమం, మహిళల ఆర్థిక స్వావలంబన, రైతుల అభివృద్ధి, గిరిజనుల హక్కుల పరిరక్షణే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని సీతక్క పేర్కొన్నారు.అధికారం అంటే ప్రజల చేత కాళ్లు మొక్కించుకోవడం కాదు ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడం. పదవులు అంటే అహంకారం ప్రదర్శించడం కాదు బాధ్యతతో సేవ చేయడం. ఈ సూత్రంతోనే ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలే ప్రభుత్వ ఉద్యోగ సాధనకు వేదికలు

మొదటిపేజీ తరువాయి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

ఉద్యోగాల కోసం గ్రంథాలయాలను ఆశ్రయించాలి

ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు క్రమం తప్పకుండా ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తూ ఖాళీలను భర్తీ చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే ఆశయం ఉన్న యువత సరైన ప్రణాళికతో చదువుతూ గ్రంథాలయాలను తమ అధ్యయన కేంద్రాలుగా మార్చుకోవాలని సూచించారు.
డిజిటల్ వినోదాలకు అలవాటు పడకుండా విలువైన సమయాన్ని చదువుకు కేటాయించాలని, మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించి పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని యువతకు పిలుపునిచ్చారు. గ్రంథాలయాల్లో లభించే పుస్తకాలు, వార్తాపత్రికలు, పోటీ పరీక్షల మెటీరియల్ నిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు గ్రంథాలయాలు కీలకం

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో, ప్రతి మండలంలో గ్రంథాలయాలు ఉండటం ఎంతో అవసరమని, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో అవి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ముఖ్యంగా గ్రూప్-1, గ్రూప్-2 తదితర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు గ్రంథాలయాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి గ్రంథాలయ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కోసం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని కలెక్టర్ అభినందించారు. గ్రంథాలయంలో స్థల కొరతను అధిగమించి అదనపు వసతులు కల్పించేందుకు జిల్లా కలెక్టర్ నిధుల నుంచి రూ.12 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు.
24 గంటల గ్రంథాలయ సేవలకు చర్యలుప్రస్తుతం జిల్లా గ్రంథాలయానికి విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో వస్తున్నారని, వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని 24 గంటల పాటు గ్రంథాలయ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన అదనపు మౌలిక వసతులను కల్పించనున్నట్లు పేర్కొన్నారు.గ్రంథాలయాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం కింద కూడా అవసరమైన ప్రతిపాదనలు పరిశీలిస్తామని తెలిపారు. విద్యార్థులు గ్రంథాలయాలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని, సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గ్రంథాలయ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు సమర్పిస్తే వాటిని పరిశీలించి సహకరిస్తామని హామీ ఇచ్చారు.
విజేతలకు బహుమతుల ప్రదానం59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు విజ్ఞానాన్ని విస్తరించేందుకు గ్రంథాలయ వారోత్సవాలు ఎంతగానో దోహదపడతాయని కార్యక్రమంలో వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి, అదనపు కలెక్టర్ గిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ చౌదరి లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ముప్కాల్‌లో ఘనంగా చేయూత పెన్షన్ల పంపిణీ

మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం పెద్దపీట

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రంలో 4.63 లక్షల మందికి చేయూత పెన్షన్లు అందుతుండగా, వారిలో 3.50 లక్షల మంది మహిళలే ఉన్నారని తెలిపారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించాలనే లక్ష్యంతో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ, వ్యాపార కార్యకలాపాలను నిర్వహించుకునేందుకు ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, పాఠశాల విద్యార్థుల యూనిఫారాల కుట్టింపు వంటి బాధ్యతలను కూడా మహిళా సంఘాలకు అప్పగించామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలు కమీషన్ రూపంలో రూ.167 కోట్ల ఆదాయం ఆర్జించాయని వివరించారు. ఇందిరమ్మ క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్ల నిర్వహణలోనూ మహిళా సంఘాలను భాగస్వామ్యం చేస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, మహిళా సంఘాల ఆదాయ వనరులు పెంపొందేలా ఆర్టీసీ అద్దె బస్సులను సమకూర్చుతున్నామని తెలిపారు.
ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిట మంజూరు చేస్తూ, స్వయం సహాయక సంఘాల ద్వారా ఇంటి నిర్మాణానికి అవసరమైన పెట్టుబడి కోసం రుణాలు అందిస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు ఇప్పటివరకు రూ.76 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని, 300కు పైగా మహిళా సంఘ భవనాలను నిర్మించామని తెలిపారు. 60 సంవత్సరాలు దాటిన మహిళలకు కూడా ఆర్థిక చేయూత అందిస్తున్నామని, స్వయం సహాయక సంఘం నుంచి రుణం తీసుకున్న సభ్యురాలు దురదృష్టవశాత్తు మరణిస్తే ఆమె తీసుకున్న రుణాన్ని మాఫీ చేయడంతో పాటు రూ.10 లక్షల ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తున్నామని మంత్రి సీతక్క వివరించారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని, ఉచిత విద్యుత్, సన్న బియ్యం వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా

తెలంగాణలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని అమలులోకి తెచ్చిందని మంత్రి సీతక్క తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, ఇప్పటికే ప్రతి నియోజకవర్గానికి 5,500 ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు.రైతులకు రూ.23 వేల కోట్ల మేర పంట రుణమాఫీ చేశామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పిస్తూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు.పార్టీలకు అతీతంగా పేదల సంక్షేమమే పరమావధిగా అన్ని ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. రానున్న రెండేళ్లలో నిజామాబాద్ జిల్లాను విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని తెలిపారు.

జిల్లాలో 20,555 మందికి కొత్తగా చేయూత పెన్షన్లు

కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, కొత్తగా చేయూత పెన్షన్లు మంజూరు కావడం ఎంతో సంతోషకరమన్నారు. గత కొంతకాలంగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందించడం అభినందనీయమన్నారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 20,555 మందికి కొత్తగా చేయూత పెన్షన్లు మంజూరయ్యాయని కలెక్టర్ వెల్లడించారు. చేయూత పెన్షన్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి తదుపరి విడతలో ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేస్తుందని, పెన్షన్ రాని వారు ఆందోళనకు గురి కావద్దని సూచించారు.



బాల్కొండ నియోజకవర్గంలో 3,092 మందికి కొత్త పెన్షన్లు

బాల్కొండ నియోజకవర్గం పరిధిలో చేయూత పథకం కింద 3,092 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి సీతక్క లబ్ధిదారులకు పెన్షన్ మంజూరీ పత్రాలను అందజేశారు. కొత్తగా మంజూరైన పెన్షన్ మొత్తాలు ఈ నెల 26వ తేదీన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మత్స్య దినోత్సవం మత్స్యకారుల జీవితాల్లో మార్పు ఎప్పుడు?

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 20

(ప్రజా జ్యోతి)

ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్యకారుల జీవితాలు, వారి హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి సమాజం ఆలోచించాల్సిన అవసరం ఉంది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలకు మత్స్యరంగం జీవనోపాధిని కల్పిస్తోంది. ముఖ్యంగా భారతదేశంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మత్స్యకారుల పాత్ర ఎంతో కీలకమైనది. చెరువులు, కుంటలు, నదులు, జలాశయాలను నమ్ముకుని తరతరాలుగా జీవిస్తున్న మత్స్యకారులు సమాజానికి ఆహారాన్ని అందించడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా తమ వంతు సహకారం అందిస్తున్నారు. అయినప్పటికీ వారి జీవితాల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి కనిపించడం లేదు.తెలంగాణ రాష్ట్రంలో మత్స్యరంగానికి విస్తృతమైన అవకాశాలు ఉన్నప్పటికీ మత్స్యకారుల సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదు. రాష్ట్రంలో వేలాది చెరువులు, కుంటలు, జలాశయాలు ఉన్నా వాటిపై ఆధారపడి జీవించే మత్స్యకారులకు సరైన ఉపాధి భద్రత లేదు. ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ, మత్స్యకార సహకార సంఘాల అభివృద్ధి, వివిధ సంక్షేమ పథకాల పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ప్రకటిస్తోంది. కానీ ఈ పథకాల వల్ల క్షేత్రస్థాయిలో మత్స్యకారుల కుటుంబాలకు ఎంత ప్రయోజనం చేకూరుతుందనే విషయంపై సమగ్ర సమీక్ష అవసరం. ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం కేటాయిస్తున్న నిధులు నిజంగా వారి అభివృద్ధికి ఉపయోగపడుతున్నాయా? చేప పిల్లల కొనుగోలు, సరఫరా, పంపిణీ ప్రక్రియలో పారదర్శకత ఉందా? చెరువుల్లో విడుదల చేస్తున్న చేప పిల్లల సంఖ్యకు, అధికారిక రికార్డుల్లో చూపిస్తున్న లెక్కలకు పొంతన ఉందా? నాణ్యతలేని చేప పిల్లల వల్ల మత్స్యకారులకు నష్టం జరిగితే బాధ్యత ఎవరిది? ఇలాంటి ప్రశ్నలకు మత్స్యశాఖ అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ పథకాల అమలులో అక్రమాలు, నిధుల దుర్వినియోగం జరుగుతున్నాయనే ఆరోపణలు వచ్చినప్పుడు వాటిపై స్వతంత్ర విచారణ జరిపించాలి. మత్స్యకారుల సంక్షేమం పేరుతో కాంట్రాక్టర్లు, మధ్యవర్తులు లబ్ధి పొందే పరిస్థితి ఉంటే దాన్ని అరికట్టాలి. మరోవైపు చెరువులు, కుంటలు క్రమంగా ఆక్రమణలకు గురవుతున్నాయి. పారిశ్రామిక కాలుష్యం, రసాయన వ్యర్థాల వల్ల అనేక నీటి వనరులు కలుషితమవుతున్నాయి. నీటి వనరులు దెబ్బతింటే చేపల ఉత్పత్తి తగ్గడమే కాకుండా వాటిపై ఆధారపడిన వేలాది కుటుంబాల జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారుతుంది. ప్రకృతి వనరులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నప్పటికీ వాటి పరిరక్షణకు మరింత కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.చేపలను ఉత్పత్తి చేయడమే మత్స్యకారుల అభివృద్ధి కాదు. వారు పట్టిన చేపలకు సరైన ధర లభించాలి. మార్కెటింగ్ సదుపాయాలు, కోల్డ్ స్టోరేజీలు, రవాణా సౌకర్యాలు కల్పించాలి. మధ్యవర్తుల దోపిడీ నుంచి మత్స్యకారులను రక్షించాలి. మత్స్యకార మహిళలకు చేపల ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీలో శిక్షణతో పాటు ఆర్థిక సహాయం అందించాలి. ప్రమాద బీమా, ఆరోగ్య భద్రత, వృద్ధాప్య పింఛన్ల వంటి సామాజిక భద్రతా చర్యలను బలోపేతం చేయాలి.ప్రభుత్వాలు మారుతున్నాయి, పథకాల పేర్లు మారుతున్నాయి, బడ్జెట్లు ప్రకటిస్తున్నారు. కానీ తరతరాలుగా నీటిని నమ్ముకుని జీవిస్తున్న మత్స్యకారుల బతుకుల్లో మాత్రం ఆశించిన మార్పు రావడం లేదు. అభివృద్ధి గణాంకాల్లో కాకుండా సామాన్య మత్స్యకారుడి ఇంట్లో కనిపించాలి. ప్రభుత్వ నిధులు నిజమైన లబ్ధిదారులకు చేరినప్పుడే సంక్షేమానికి



అర్థం ఉంటుంది. మత్స్యకారుల సమస్యలను కేవలం ఎన్నికల సమయంలో గుర్తుచేసుకునే అంశంగా కాకుండా నిరంతర ప్రజా సమస్యగా ప్రభుత్వాలు పరిగణించాలి.ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మనం గుర్తించాల్సిన విషయం ఒక్కటే. చెరువుల్లో చేపల ఉత్పత్తి పెరగడం ఎంత ముఖ్యమో, చేపలు పట్టే మత్స్యకారుల జీవితాల్లో ఆర్థిక భద్రత, ఆత్మగౌరవం పెరగడం కూడా అంతే ముఖ్యం. మత్స్యకారుల శ్రమకు తగిన గుర్తింపు, వారి హక్కులకు రక్షణ, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత కల్పించినప్పుడే ప్రపంచ మత్స్య దినోత్సవానికి నిజమైన సార్థకత చేకూరుతుంది. మత్స్యకారుల అభివృద్ధి అంటే కేవలం మత్స్యరంగ అభివృద్ధి కాదు.. అది గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి, సామాజిక న్యాయం, శ్రమజీవుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశం.

రచన: ఆర్. అరవింద్ 9533687400

రూ.10 లక్షల వి.బి.జి. రామ్ జి నిధులతో మహిళా సంఘ భవన నిర్మాణానికి ముగ్గు

మహిళా సంఘాలకు సొంత భవనం కల్పించడమే లక్ష్యం

కామారెడ్డి రూరల్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి మండలం శాబ్దిపూర్ గ్రామంలో వి.బి.జి. రామ్ జి నిధుల ద్వారా రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సంఘ భవనానికి గురువారం ముగ్గు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో మహిళా సంఘాల కార్యకలాపాలకు సొంత భవనం అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మ, ఉప సర్పంచ్ నర్సింలు, మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, వార్డు సభ్యులు గంగారెడ్డి, పద్మ, శిరీష, సీసీ, ఫీల్డ్ అసిస్టెంట్ రవి తదితరులు పాల్గొన్నారు.మహిళా సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకోవడానికి, వివిధ సంక్షేమ కార్యక్రమాలపై చర్చించుకోవడానికి ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని గ్రామస్థులు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం మరింత పెరిగేందుకు ఈ భవన నిర్మాణం దోహదపడుతుందని పేర్కొన్నారు.



సత్యసాయి బాబా 101వ జయంతి వేడుకలు 108 మందికి అన్నదానం

వృద్ధాశ్రమంలోని 23 మంది వృద్ధులకు చీరలు, ఆహారం, మఫ్లర్లు, మంకీ క్యాప్స్ పంపిణీ

కామారెడ్డి, రూరల్ నవంబర్ 20 (ప్రజాజ్యోతి)

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 101వ జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కామారెడ్డి పట్టణంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బాబా వారి “మానవ సేవే మాధవ సేవ” సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకుని భక్తులు ప్రేమతో, భక్తితో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా 108 మంది నారాయణులకు అన్నదానం నిర్వహించారు. అలాగే కామారెడ్డిలోని ప్రభుత్వ వృద్ధాశ్రమంలో నివసిస్తున్న 23 మంది వృద్ధులకు చీరలు, ఆహారం, మఫ్లర్లు, మంకీ క్యాప్స్ పంపిణీ చేశారు. వృద్ధులకు అవసరమైన వస్తువులను అందజేస్తూ వారితో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు.భగవంతుడిని సేవించడం అంటే కష్టాల్లో ఉన్న మానవులకు సేవ చేయడమేనని, సేవా కార్యక్రమాల ద్వారా బాబా వారి బోధనలను ఆచరణలో పెట్టడమే నిజమైన భక్తి అని నిర్వాహకులు పేర్కొన్నారు.



టీఆర్ఎస్ పార్టీ ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడిగా జక్కుల సంతోష్ కుమార్

ఎల్లారెడ్డి, నవంబర్ -20(ప్రజా జ్యోతి)

టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) పార్టీ ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడిగా జక్కుల సంతోష్ కుమార్ నియమితులయ్యారు.పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు నియోజకవర్గ ఇన్‌చార్జి ఎదురుగట్ల సంపత్ గౌడ్ ప్రకటించారు.ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవితకు, నియోజకవర్గ ఇన్‌చార్జి సంపత్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



గ్రామంలో నూతన పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తాం: సర్పంచ్

(ప్రజాజ్యోతి),లింగంపేట నవంబర్ 20

లింగంపేట్ మండలం బోనాల్ గ్రామంలో నూతనంగా మంజూరైన పెన్షన్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ గమ్రియా నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన పెన్షన్ లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని, గ్రామ అభివృద్ధికి నిరంతరం తోడ్పడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ గౌడ్, మోతి రామ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



షీటీంపై విద్యార్థులకు అవగాహన

ఎల్లారెడ్డి, నవంబర్ 10(ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం షీటీంపై విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.షీటీం కానిస్టేబుల్ శ్రీశైలం, మంజుల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలోని కాని, ఇతర ప్రాంతాల్లో గాని మహిళల పట్ల, బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల, ఆకతాయిలు ఇబ్బందులకు గురి చేస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణ సమయంలో టీ షేఫ్ యాప్ ను ఉపయోగించాలన్నారు. సమాజంలో ఎక్కువగా తెలిసిన వారితోనే ఎక్కువగా చేదింపులకు గురవుతున్నారని, అలాంటి సమయంలో పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగినప్పుడు 1930 కు ఫిర్యాదు చేయాలని, ఇతర ఇబ్బందులు కలిగినప్పుడు వందకు డయల్ చేయాలని, మహిళల రక్షణ కోసం 8712686094 సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో షీటీం సిబ్బంది శ్రీశైలం, మంజుల, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



79 కుటుంబాలకు ఇందిరమ్మ జీవిత బీమా పథకం

రాఘవపూర్‌లో ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తి..

అర్హులైన కుటుంబాలకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

కామారెడ్డి రూరల్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి)

గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకంలో భాగంగా కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో 79 కుటుంబాలకు సంబంధించిన వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేశారు. గురువారం గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొని నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు.గ్రామంలోని అర్హులైన కుటుంబాలను గుర్తించి, ఇందిరమ్మ జీవిత బీమా పథకం ద్వారా వారికి భద్రత కల్పించే దిశగా వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచే విధంగా జీవిత బీమా పథకాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.79 కుటుంబాలకు సంబంధించిన నమోదు ప్రక్రియను పూర్తి చేయడం ద్వారా గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు పథకం ప్రయోజనాలు అందించే దిశగా ముందడుగు పడింది.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎంపీడీవో హెప్సీబా రాణి, గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్, ఉప సర్పంచ్ నరేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవి లత, చంద్రకళ, జీపీఓ రవి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



క్యాసం పల్లి తండాలో 31 మందికి చేయూత పెన్షన్ మంజూరు పత్రాలు పంపిణీ

అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు అందజేత

కామారెడ్డి రూరల్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి మండలం క్యాసం పల్లి తండా గ్రామంలో నూతనంగా పెన్షన్లు మంజూరైన 31 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. గ్రామంలో అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు గ్రామ ప్రజాప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీనివాస్, ఉప సర్పంచ్ సంధ్య, వార్డు సభ్యులు శర్మన్, నీలా, మంగి, సరిత, నీలా, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాణి తదితరులు పాల్గొన్నారు. 31 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు కావడంతో గ్రామంలో ఆనందం వ్యక్తమైంది.



డిసెంబర్ 1 నుంచి ఉచిత సన్నబియ్యం పంపిణీ

ఒక్కో యూనిట్‌కు 6 కిలోల చొప్పున బియ్యం..

15వ తేదీ వరకు పంపిణీ

కామారెడ్డి రూరల్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి మండల పరిధిలో రేషన్ కార్డుదారులకు డిసెంబర్ 1వ తేదీ నుంచి ఉచిత సన్నబియ్యం పంపిణీ ప్రారంభం కానుంది. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఒక్కో యూనిట్‌కు 6 కిలోల చొప్పున సన్నబియ్యాన్ని ఉచితంగా అందించనున్నారు. అంత్యోదయ కార్డుదారులకు 35 కిలోలు, అన్నపూర్ణ కార్డుదారులకు 10 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేయనున్నారు.

15వ తేదీలోపు బియ్యం తీసుకోవాలి

ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మాత్రమే రేషన్ బియ్యం పంపిణీ చేయనున్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు. నిర్ణీత గడువులోగా కార్డుదారులు తమకు కేటాయించిన రేషన్ దుకాణాల ద్వారా బియ్యం తీసుకోవాలని సూచించారు. అయితే ఈ నెలలో డిసెంబర్ నెలకు మాత్రమే ఈ విధమైన పంపిణీ షెడ్యూల్‌ను కేటాయించినట్లు అధికారులు స్పష్టం చేశారు. రేషన్ కార్డుదారులు ఈ విషయాన్ని గమనించి నిర్ణీత సమయంలో బియ్యం పొందాలని పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు.

కబడ్డీలో సజ్జన్‌పల్లి విద్యార్థిని సత్తా,రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజా జ్యోతి,లింగంపల్లి నవంబర్ 20

లింగంపేట్: క్రీడా రంగంలో సజ్జన్‌పల్లి పాఠశాల విద్యార్థిని మెరిసింది. కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో అండర్-14 బాలికల విభాగంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తరఫున ప్రతిభ కనబరిచిన లింగంపేట్ మండలం సజ్జన్‌పల్లి పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని ఎల్లమొల్ల లక్ష్మి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది.ఈ నెల 22 నుంచి 24 వరకు మహబూబాబాద్ జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌లో ఆమె పాల్గొననుంది. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. విద్యార్థిని లక్ష్మిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందిస్తూ, రాష్ట్ర స్థాయిలోనూ విజయం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



ఉగ్రవాయిలో 24 మందికి చేయూత పథకం మంజూరు పత్రాల పంపిణీ

అర్హులైన లబ్ధిదారులకు చేయూత పథకం ద్వారా ఆర్థిక భరోసా

కామారెడ్డి రూరల్ నవంబర్ 20 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలో చేయూత పథకానికి సంబంధించి 24 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. గురువారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్, ఉప సర్పంచ్ భాస్కర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పథకం మంజూరు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తోందన్నారు. చేయూత పథకం ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించడంతో వారి జీవనోపాధికి తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సాలూర ప్రభుత్వ పాఠశాలలకు యోగా గ్రీన్ మ్యాట్ల పంపిణీ

- విద్యార్థుల్లో యోగా పట్ల ఆసక్తి పెంపొందించడమే లక్ష్యం - లయన్స్ క్లబ్ ఆచన్‌పల్లి

సాలూర:

విద్యార్థుల్లో యోగా పట్ల ఆసక్తిని పెంపొందించి, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆచన్‌పల్లి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా శుక్రవారం సాలూర మండల కేంద్రంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలలకు యోగా గ్రీన్ మ్యాట్లను పంపిణీ చేశారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పీఆర్టీయూ జిల్లా మాజీ అధ్యక్షులు, లయన్స్ క్లబ్ ఆచన్‌పల్లి ప్రతినిధి ఇల్తెపు శంకర్ సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఇల్తెపు శంకర్ మాట్లాడుతూ.. విద్య, వైద్య రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఎంఈఓ, ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు మండలంలోని మిగిలిన 11 ప్రభుత్వ పాఠశాలలకు కూడా యోగా గ్రీన్ మ్యాట్లను అందజేస్తామని హామీ ఇచ్చారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి, వారి సంక్షేమానికి లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సొక్కం లావణ్య రవి, ఎంఈఓ రాజీ మంజుష, ఏఎంసీ డైరెక్టర్ లక్ష్మణ్ పటేల్, హున్సా, సాలూర సొసైటీల చైర్మన్లు మందర్న రవి, అల్లె రమేష్, సీనియర్ నాయకులు సొక్కం రవి, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు కల్లూరి శంకర్, కార్యదర్శి లక్ష్మణ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వై. దుర్గారావు, కార్యదర్శి వై. రమణారెడ్డి, కోశాధికారి కైలాస్ అప్ప, సీనియర్ ప్రతినిధి చక్రవర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దుర్కి చౌరస్తాలో ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలపాల్సిందే!

ఆర్టీసీ అధికారులు స్పందించకుంటే ఆదివారం రాస్తారోకో

బాన్సువాడ డిపో మేనేజర్‌కు వినతి చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తుల ఆగ్రహం

కామారెడ్డి రూరల్ నవంబర్ 20 (ప్రజాజ్యోతి)

దుర్కి గ్రామ చౌరస్తాలో ఎక్స్‌ప్రెస్ బస్సులను నిలపాలని గ్రామ ప్రజలు, విద్యార్థులు, యువకులు డిమాండ్ చేశారు. గ్రామ ప్రజల ప్రయాణ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి ఎక్స్‌ప్రెస్ బస్సులకు హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో ఆదివారం రోజున గ్రామ ప్రజలు, విద్యార్థులు, యువకులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలతో కలిసి రాస్తారోకో నిర్వహించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ విషయమై నాలుగు రోజుల క్రితమే టీఎస్ఆర్టీసీ బాన్సువాడ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాకపోవడంతో శుక్రవారం దుర్కి గ్రామంలో అంబేద్కర్ సంఘం నాయకులు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు విలేకరుల సమావేశం నిర్వహించి తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ చౌరస్తాలో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగకపోవడంతో దుర్కి గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రతిరోజూ గ్రామం నుంచి పట్టణాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, మహిళలు, వృద్ధులు బస్సుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ముఖ్యంగా అత్యవసర పనుల నిమిత్తం ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ జనాభా, ప్రయాణికుల సంఖ్య, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని దుర్కి గ్రామ చౌరస్తాలో అన్ని ముఖ్యమైన ఎక్స్‌ప్రెస్ బస్సులకు నిర్దిష్ట సమయాల్లో హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ప్రజా రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచే బాధ్యత అధికారులపై ఉందని, ప్రజల సమస్యను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు.



ఆదివారం రాస్తారోకోకు సిద్ధం

ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి దుర్కి చౌరస్తాలో ఎక్స్‌ప్రెస్ బస్సుల నిలుపుదలకు చర్యలు తీసుకోకపోతే ఆదివారం గ్రామ ప్రజలు, విద్యార్థులు, యువకులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలందరినీ కలుపుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో రాస్తారోకో నిర్వహించి నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య, దళిత యువరత్న అవార్డు గ్రహీత బంగారు హరి ప్రసాద్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకుడు గారుగల్ల వెంకటేష్, అంబేద్కర్ సంఘం నాయకులు బంగారు గంగాధర్, బేగరి బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జలీల్, గోగుల సాయిలు, గారుగల్ల సాయిలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి డిగ్రీ కళాశాల మాజీ అధ్యాపకుడు కిరణ్ కుమార్‌కు డాక్టరేట్

ఎల్లారెడ్డి, నవంబర్ -20(ప్రజా జ్యోతి)



ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2022 నుంచి 2026 వరకు జంతుశాస్త్ర అధ్యాపకుడిగా విధులు నిర్వహించిన ఎం. కిరణ్ కుమార్ డాక్టరేట్ పట్టా పొందారు.రాజస్థాన్ రాష్ట్రంలోని శ్రీ జగదీష్ ప్రసాద్ జబర్మల్ టిబ్రేవాలా విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ డాక్టర్ ఇమ్రాన్ ఖాన్ పర్యవేక్షణలో ఆయన పరిశోధన పూర్తి చేశారు.కాంపరేటివ్ స్టడీ ఆఫ్ ద ఎఫికేసి ఆఫ్ ఫైటో కెమికల్ ఫార్ములేషన్స్ ఇన్ డయాబెటిక్ వూండ్ హీలింగ్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఆయనకు డాక్టరేట్ లభించింది. ఈ పరిశోధనలో మధుమేహం కారణంగా ఏర్పడే గాయాలు మానడంలో వివిధ ఔషధ మిశ్రమాల పనితీరును తులనాత్మకంగా అధ్యయనం చేశారు.ఈ సందర్భంగా ఎం. కిరణ్ కుమార్‌కు కళాశాల ప్రిన్సిపాల్, పలువురు అధ్యాపకులు, విద్యావేత్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు. ఆయన మరిన్ని ఉన్నత విద్యా, పరిశోధనా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఎండిన చెట్టు తొలగింపు.. రాకపోకలకు మార్గం సుగమం

గాంధారి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలం బూర్గుల్ వెళ్లే మార్గంలో శుక్రవారం ఎండిపోయిన చెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగా పడింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, స్థానిక ప్రజలు స్పందించి చెట్టును తొలగించారు. అందరి సహకారంతో రహదారిని శుభ్రం చేసి రాకపోకలను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా సమయస్ఫూర్తితో స్పందించి సహకరించిన వారిని ఎస్ఐ మహేందర్ అభినందించారు.



ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా

కామారెడ్డి మున్సిపాలిటీలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

డిసెంబర్ 18 వరకు వార్డుల వారీగా నమోదు శిబిరాలు

కామారెడ్డి, ప్రతినిధి నవంబర్ 20 (ప్రజాజ్యోతి)

కుటుంబ పెద్ద మరణంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కామారెడ్డి మున్సిపాలిటీలో శుక్రవారం ప్రారంభమైంది. కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించనున్నారు.ముఖ్యమంత్రి సిద్దిపేటలో రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించిన నేపథ్యంలో కామారెడ్డి పట్టణంలోని 38వ, 15వ వార్డుల్లో ఏర్పాటు చేసిన నమోదు శిబిరాలను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గిరి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. కుటుంబ యజమాని సహజ మరణం లేదా ప్రమాదవశాత్తు మరణించినా ఆ కుటుంబానికి తక్షణ ఆర్థిక భరోసా కల్పించడమే పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.04 కోట్ల కుటుంబాలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. మరణ ధ్రువీకరణ పత్రం సమర్పించిన ఎనిమిది రోజుల్లోనే బాధిత కుటుంబ ఖాతాలో రూ.5 లక్షలు జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. బీమా నమోదు సమయంలో నామినీ వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయించుకోవాలని సూచించారు. మెప్మా, ఐకేపీ మహిళలతో పాటు తెల్ల రేషన్ కార్డులు కలిగిన మహిళలకు నాణ్యమైన చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 26న కళాభారతిలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల ఒకరికి రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించేలా పథకాన్ని సమగ్రంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. నమోదు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో జరుగుతుందని, లబ్ధిదారులు ఎలాంటి దరఖాస్తు ఫారాలు నింపాల్సిన అవసరం లేదన్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, వాడుకలో ఉన్న మొబైల్ నంబర్ తీసుకుని నమోదు శిబిరాలకు హాజరుకావాలని సూచించారు.జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలలో నమోదు శిబిరాలు ప్రారంభమయ్యాయని, కామారెడ్డి మున్సిపాలిటీలోని 49 వార్డులతో పాటు అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో డిసెంబర్ 18 వరకు దశలవారీగా శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివారాలు, సెలవు దినాలు మినహా ప్రతి వార్డులో మూడు రోజుల పాటు నమోదు కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గిరి మాట్లాడుతూ కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా ఆదుకునేందుకు ఈ పథకాన్ని రూపొందించారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వార్డుల్లో ఏర్పాటు చేసిన నమోదు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం 38వ, 15వ వార్డుల్లో తొలి విడతగా నమోదు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, అధికారులు నమోదు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్ పర్వత, మెప్మా పీడీ శ్రీధర్ రెడ్డి, తహసీల్దార్, 15వ వార్డు కౌన్సిలర్ అనిత, ఇతర వార్డు కౌన్సిలర్లు, వార్డు అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం: సాయిరాం యాదవ్

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 20

లింగంపేట్,ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ గారి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని లింగంపేట్ మండలం శెట్పల్లి గ్రామంలో ఘనంగా ప్రారంభించారు.శెట్పల్లి గ్రామ సర్పంచ్ అట్టెం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జజూ సురేందర్, వీ=ా సురేష్ కుమార్, వీణూ ప్రవీణ్ కుమార్, మండల అధ్యక్షులు సాయిరాం యాదవ్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొని పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సాయిరాం యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించిన సందర్భంలో కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలవాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తోందని, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి మార్గదర్శకత్వంలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైనారిటీ సెల్ రఫీయొద్దీన్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సక్రు నాయక్, లింగంపేట్ సర్పంచ్ కౌడ రవీందర్, జిల్లా దిశ కమిటీ సభ్యులు దేశముక్కు రాజు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తుమ్మలపల్లి శ్రీనివాస్ రెడ్డి, అయ్యపల్లి తాండ సర్పంచ్ పోల్ సింగ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు దురిశెట్టి అశోక్, బానాపూర్ తాండ మాజీ సర్పంచ్ పీర్ సింగ్, శెట్పల్లి ఉప సర్పంచ్ బాల్లయ్య, గోనె లింగం, మండల నాయకులు, గ్రామ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



జిల్లాస్థాయి పోటీల్లో పేట్ సంగం విద్యార్థుల సత్తా

వ్యాసరచనలో శశాంక్‌కు ద్వితీయ స్థానం..

క్విజ్‌లో వేదశ్రీ విజయం

గాంధారి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి)

జిల్లాస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల్లో గాంధారి మండలం పేట్ సంగం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలోని ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ నిర్వహించిన పోటీల్లో పాఠశాలకు చెందిన మోతే శశాంక్ వ్యాసరచనలో ద్వితీయ స్థానం సాధించగా, వేదశ్రీ క్విజ్ పోటీలో విజయం సాధించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. విద్యార్థుల విజయంపై మండల తహసీల్దార్ రేణుక చౌహన్, ఎంఈఓ శ్రీహరి, ప్రధానోపాధ్యాయుడు కుమారస్వామి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు జాయింట్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించిన కుమారస్వామి, బండి రాజు, లింగమయ్యలను అభినందించారు.



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కే అత్యంత కీలకం

యువతలో ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంచాలి

ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, ప్రతినిధి నవంబర్ 20 (ప్రజాజ్యోతి)

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ముఖ్యంగా యువతలో ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు ప్రాధాన్యతపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించిన ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ (పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బహుమతులు, షీల్డులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజలు తమ ఓటు ద్వారా ఎన్నుకునే ప్రజాప్రతినిధులే దేశ, రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పనలో ప్రధాన పాత్ర పోషిస్తారని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఎన్నికల సమయంలో తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

యువత ఓటింగ్‌లో చురుకుగా పాల్గొనాలి

పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా యువతలో ఓటింగ్ శాతాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థులు ఓటు హక్కు విలువను ఇప్పటి నుంచే గుర్తించి, 18 సంవత్సరాలు నిండిన వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాకుండా ప్రజాస్వామ్యం పట్ల ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. సరైన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు.

ఎన్నికల ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల విధానం, ఓటు హక్కుపై అవగాహన పెంపొందించేందుకు ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌లు ఎంతో ఉపయోగపడుతున్నాయని కలెక్టర్ అన్నారు. ఈ క్లబ్‌ల ద్వారా విద్యార్థులకు ఓటరు నమోదు ప్రక్రియ, ఎన్నికల నిర్వహణ విధానం, ఓటు వేసే పద్ధతి, ఈవీఎంలు, వీవీప్యాట్ వినియోగం, వాటి ప్రాముఖ్యత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు అధికారులు వివరించారు.క్విజ్, వ్యాసరచన తదితర పోటీల ద్వారా విద్యార్థులకు ఎన్నికల వ్యవస్థపై అవగాహన కల్పించడంతో పాటు ప్రజాస్వామ్యంపై ఆసక్తిని పెంపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు అందజేసి వారి ప్రతిభను ప్రశంసించారు. భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి. విక్టర్ (ఏసీ-రెవెన్యూ), ఎన్.వై. గిరి (ఏసీ-ఎల్‌బీ), జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, వివిధ పాఠశాలలు, కళాశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బూర్గుల్‌లో ఇందిరమ్మ కుటుంబ బీమా యోజన పథకం ప్రారంభం

గాంధారి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలం బూర్గుల్ గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా యోజన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా ప్రారంభించరు . గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సౌమ్య--మోహన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకుని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ, ఎంపీడీవో రాజేశ్వర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగసాని శ్రీనివాస్, తిప్పారం సర్పంచ్ ప్రమోద--మాధవరావు, కరక్‌వాడి సర్పంచ్ సుధాకర్‌రావు, సోమ్లా నాయక్ తండా సర్పంచ్, గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



బాల్కొండలో మల్లన్న ముఖద్వారం ప్రారంభోత్సవం

బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 20:

బాల్కొండ మండల కేంద్రంలోనేడు సుప్రసిద్ధ దేవస్థానం మల్లన్న ఆలయ ముఖద్వారం ప్రారంభొత్సవం అతి పురాతన ఆరాధ్య పుణ్యక్షేత్రం మల్లన్న దేవలయం ముఖద్వారం కామన్ ఆలయ కమిటీ కొత్తూరు సాగర్ నేతృత్వంలో గ్రామపెద్దల ప్రజల సౌజన్యంతో ఏర్పాటు చేస్తూ స్థాపించారు ఈ సందర్భంగా మల్లన్న కమిటీ అధ్యక్షుడు కొత్తూరు సాగర్ గ్రామ సర్పంచ్ గాండ్ల రాజేష్,విడిసి అధ్యక్షులు ఏళ్ళె రాజేశ్వ మాట్లాడుతూ సుదూర ప్రాంతాలనుండి అలయనికి వచ్చే భక్తులకు అలయం ఆనవాళ్లు తెలియజేసే క్రమంలో మంచి ఆలోచనచే.కామన్ ముఖద్వారం ఏర్పాటు చేయడం చాలా అభినందనియం అంటూ అలయకమిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు అర్చకస్వామి దత్తు పంతులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మగ పూర్ణిమకు 5 రోజులపాటు మల్లన్న జాతర ఉత్సవాలు జరుగుతాయని అందరికి శుభాలు కలగాలని అకక్షించారు.జైమల్లన్న కు అంటూ ఈశ్వర నామస్మరణ చేశారు.ఈ కార్యక్రమంలో బాల్కొండ గ్రామపెద్ద మనుషులు, మల్లన్న కమిటీ సభ్యులు, పంచాయతీ వార్డ్ సభ్యులు, విడిసి సభ్యులు మరియు పంచాయతీ కార్యదర్శి మోహన్ నాయక్, బరిగేడి మల్లేష్,బండి మల్లేష్,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన ప్రధాని ఫోటోతో కలిగిన బ్యాగులు కిరాణా దుకాణాల్లో

పేదలకు దక్కాల్సిన బ్యాగులు పెద్ద కిరాణా దుకాణాల్లో

నిజామాబాద్, నవంబర్ 20, ప్రజా జ్యోతి.



నిజామాబాద్ జిల్లాలో డివిజన్ లలో కిరాణా దుకాణాలలో దేశ ప్రధానమంత్రి చిత్రపటం కలిగిన గరీబ్ కళ్యాణ్ యోజన అంత్యోదయ అన్నయోజన చేతి బియ్యం సంచులను పేదల సౌకర్యార్థం రేషన్ డీలర్లకు అందజేయడం జరిగింది కానీ ఆ బ్యాగులు మాత్రం ప్రైవేటు దుకాణాల్లో దర్శనమిస్తున్నాయి . బోధన్ పట్టణంలో పోస్ట్ ఆఫీస్ వద్దగల పెద్ద కిరాణా దుకాణంలో పలువురు చేతిలో ఈ బ్యాగులు కనిపించడం గమనార్హం. ఇలా ఎన్ని కిరాణా దుకాణాల్లో ఈ బ్యాగులు సప్లై అయ్యాయో సప్లై చేస్తున్న వారిని పట్టుకోవాల్సిందిగా పలువురు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తమకు దక్కాల్సిన బ్యాగులు ప్రైవేటు దుకాణం చేతుల్లోకి వెళు న్నాయని , దీనిపై వివరణ ఒక కిరాణా దుకాణం లో అడగగా ఈ బ్యాగులను ఒక వ్యక్తి వచ్చి అమ్మివేసినాడు అని సమాధానం చెప్పడం ప్రభుత్వ పనితీరు ఏ విధంగా ఉందో తెలిసిపోతుంది అమ్మినవాడు డీలర్ లేక కిరాణా దుకాణాలకు బ్యాగులను సప్లై చేసేవాడా ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు సివిల్ సప్లై అధికారులు ఇలాంటి విషయాల్ని అసలు పట్టించుకో లేకపోతున్నారా అధికారుల దృష్టికి రావడం లేదా అనే సందేహాలు నివృతం అవుతున్నాయి. ఇలా పేద ప్రజలకు దక్కాల్సిన బ్యాగులు ప్రైవేటు దుకాణాల్లో దర్శనం ఇవ్వడంతో సదరు డీలర్లను ప్రశ్నించగా మాకు అలాంటి బ్యాగులు మాత్రం రాలేదు అని చెప్పడం కొసమెరుపు ఈ బ్యాగులు ప్రైవేటు దుకాణాలకు ఎవరు అందజేస్తున్నారు .దీనిపై పూర్తి విచారణ చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులకు ఉంది దీనిపై పూర్తి విచారణ జరిపించి ఆ బ్యాగులు ఎక్కడ నుండి ఎక్కడికి వెళ్తున్నాయి అనే నిజానాలు తెలిసే వరకు నిత్య కథనం ప్రచురితమవుతుందని చివరకు జిల్లాస్థాయి అధికారులకు కలెక్టర్ డిఎస్ఓ సైతం దీనిపై ఈ విషయంపై సానుకూలంగా స్పందించి పేదలకు చెందాల్సినవి ఇలా పక్కదారిని దారిన పడితే ఎవరు ఎవరికి ఏం చెప్పుకోవాలి ఇప్పటికైనా ఈ విషయంపై చర్య తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులను పరిశీలించిన పోచారం శ్రీనివాసరెడ్డి.

కోటగిరి, నవంబర్ 20, ప్రజా జ్యోతి.

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలంలోని సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనుల పురోగతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి క్షేత్రస్థాయిలో శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా రిజర్వాయర్ నిర్మాణ పనుల ప్రస్తుత స్థితిగతులను కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. పనులను నిర్దేశిత సమయంలోగా త్వరితగతిన పూర్తి చేయాలని, నిర్మాణంలో ఎలాంటి నాణ్యతా లోపాలు తలెత్తకుండా నిర్దేశిత ప్రమాణాల ప్రకారం పనులు చేపట్టాలని సూచించారు.రిజర్వాయర్ నిర్మాణ పనుల్లో వేగం పెంచడంతో పాటు, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా చూడాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పోచారం గారి వెంట వర్ని, బాన్సువాడ గ్రామీణ మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు, సిద్దాపూర్ పరిసర గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





కిష్టాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

బీర్కూర్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):

కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన పుల్లేరి రవి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నిర్మించుకున్న నూతన ఇంటిలో గురువారం గృహప్రవేశ వేడుకను ఘనంగా నిర్వహించారు.ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న తమ కల ఇందిరమ్మ ఇళ్ల పథకంతో నెరవేరడంతో రవి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బంధుమిత్రులు, గ్రామస్తులు నూతన గృహాన్ని సందర్శించి పుల్లేరి రవి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లేని బాబురావు, ఉప సర్పంచ్ అట్కురి కృష్ణ, వార్డు సభ్యులు వంగరి కృష్ణ, కొట్టే రాజు, శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు తోట మాణిక్, బొంబాయి రాము, పర్సు హనుమంతు, వడ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ముప్కాల్ మరియు బాల్కొండ మండల స్థాయి క్రీడోత్సవాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు విజయకేతనం

బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 20:

మండల స్థాయి క్రీడోత్సవాల్లో ఆదర్శ పాఠశాల బాల్కొండ విద్యార్థులు పలు పోటీలలో విజయాలు సాధించారు వాలీబాల్ అండర్ 17 బాయ్స్ ద్వితీయ బహుమతి అండర్ 14 కబడ్డీ బాయ్స్ ద్వితీయ బహుమతి అండర్ 17 గర్ల్స్ కబడ్డీ తృతీయ బహుమతి ఖో ఖో అండర్ 17 బాయ్స్ తృతీయ బహుమతి అండర్ 14 గర్ల్స్ ఖో ఖో తృతీయ బహుమతి అండర్ 14 బాయ్స్ ఖో ఖో తృతీయ బహుమతి మార్చి ఫస్ట్ లో నాలుగో స్థానంలో నిలిచి విజయకేతనం ఎగురవేశారు అని వ్యామ ఉపాధ్యాయులు ముత్తెన్న తెలిపారు వీరిని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్ గారు ఉపాధ్యాయ బృందం అభినందించారు.



కలలు కనండి... వాటిని సాకారం చేసుకోండి బట్టు రాజేశ్వర్

బాల్కొండ పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమం

బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 20:

బాల్కొండ మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలోవిద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్ అన్నారు. “కలలు కనండి... వాటిని సాకారం చేసుకోండి” అనే సందేశంతో శుక్రవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు.నిహా అండ్ కో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన నిహా అకాడమీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు సరైన కెరీర్‌ను ఎంచుకునేలా మార్గనిర్దేశం చేస్తున్న టెక్నికల్ లీడ్,కెరీర్ గైడెన్స్ యాప్ రూపకర్త అరుణ్ అడెపు విద్యార్థులకు వివిధ వృత్తి విద్యా అవకాశాలు, భవిష్యత్తు కెరీర్ మార్గాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఆసక్తులు, అభిరుచులు, వ్యక్తిగత సామర్థ్యాలను గుర్తించి వాటికి అనుగుణంగా ఉన్నత విద్యా కోర్సులను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్, మెడిసిన్, లా, డిఫెన్స్, ఆర్ట్స్, ఐటీ, కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తదితర రంగాల్లో అందుబాటులో ఉన్న అవకాశాలను వివరించారు.జాతీయ విద్యా విధానం--2020 లక్ష్యాలకు అనుగుణంగా పదో తరగతి నుంచే విద్యార్థులకు సమగ్ర కెరీర్ గైడెన్స్, కౌన్సెలింగ్ అందించడం ఎంతో అవసరమని ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్ తెలిపారు. విద్యార్థుల ఆసక్తులు, వ్యక్తిత్వం, సామర్థ్యాలను అంచనా వేసేందుకు సైకోమెట్రిక్ పరీక్షలు, ఆప్టిట్యూడ్ టెస్టులు, వ్యక్తిగత కౌన్సెలింగ్ వంటి కార్యక్రమాలను ప్రోత్సహించనున్నట్లు పేర్కొన్నారు.అలాగే విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలు,డిజిటల్ అక్షరాస్యత వంటి 21వ శతాబ్దపు నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.కెరీర్ కార్నర్ ఏర్పాటు,వివిధ ప్రవేశ పరీక్షలు జేఈఈ,నీట్ క్లాత్ తదితర పరీక్షల సమాచారం,ఉన్నత విద్యా అవకాశాలపై అవగాహన, క్షేత్ర పర్యటనలు, కెరీర్ మేళాల ద్వారా విద్యార్థులకు నిరంతరం మార్గనిర్దేశం చేస్తామని వివరించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సహకరించి, తమ అకాడమీని ఎంపిక చేసుకున్న ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్‌కు నిహా అకాడమీ హెడ్ పల్లవి సంగెం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే ఇలాంటి అర్థవంతమైన కార్యక్రమాలను ఏ పాఠశాలలోనైనా నిర్వహించేందుకు తమ అకాడమీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.విద్యార్థులు తమ లక్ష్యాలపై స్పష్టతతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా వక్తలు ఆకాంక్షించారు.



వరి ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి

ప్రజా జ్యోతి,లింగంపేట నవంబర్ 20

లింగంపేట్ మండలంలో వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలో రైతులను కలిసి ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని విమర్శించారు.మండలంలో ఇప్పటివరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను,ప్రారంభించకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు ధాన్యం విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సన్న వడ్లను క్వింటాల్‌కు రూ.2,800కే కొనుగోలు చేస్తూ, ప్రభుత్వం ప్రకటించిన బోనస్ కూడా రైతులకు అందడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హామీలను నమ్మి సన్న వడ్లు సాగు చేసిన రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు.దొడ్డు వడ్ల కొనుగోళ్లు కూడా సక్రమంగా జరగడం లేదని, ప్రైవేట్ వ్యాపారులు క్వింటాల్‌కు ఆరు కిలోల వరకు తరుగు తీస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. సుమారు 40 రోజులుగా రైతులు ధాన్యాన్ని కొనుగోలు కోసం నిల్వ ఉంచుకున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు అందుబాటులో లేకపోవడంతో దళారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. భవానీపేట్ గ్రామంలో కర్ణాటకకు చెందిన దళారులు సుమారు 10 లారీల ధాన్యం కొనుగోలు చేసి, రైతులకు డబ్బులు చెల్లించకుండా ఫోన్‌లు స్విచ్ ఆఫ్ చేసి పరారయ్యారని తెలిపారు. ప్రభుత్వ కొనుగోళ్లు లేకపోవడం వల్ల రైతులు ఇలాంటి మోసాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సన్న వడ్లకు ప్రభుత్వం వెంటనే బోనస్ చెల్లించాలని, యాసంగి రైతుబంధు నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సన్న, దొడ్డు వడ్లను ఎలాంటి తరుగు లేకుండా కొనుగోలు చేయాలని కోరారు. రైతులు దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని అన్నారు.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై డీసీఓతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని కోరినట్లు తెలిపారు. రాబోయే రెండు, మూడు రోజుల్లో కొనుగోళ్లు ప్రారంభించకపోతే జిల్లా బంద్‌కు పిలుపునివ్వడంతో పాటు కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఒరిగిందేమీ లేదని, రాజకీయ విమర్శలు





చేయడం తప్ప రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

చెరువులో పడి ఒకరు మృతి

- ఏడు గంటల పాటు గాలించి మృతదేహాన్ని వెలికితీసిన పోలీసులు,ఫైర్ సిబ్బంది

సదాశివనగర్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువులో ఒకరు పడి మృతి చెందారని ఎస్సై పుష్పరాజ్. తెలిపారు. ఎస్సై పుష్పరాజ్. తెలిపిన వివరాల ప్రకారం.అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన ఎడ్ల నర్సింలు. (34) సంవత్సరాల అనే వ్యక్తి గ్రామంలోని పెద్ద చెరువులో పడి మృతి చెందాడు.ఈ నెల 19వ తేదీ ఉదయం ఇంటి నుంచి గ్రామంలోని గోదాం లో పని చేయడానికి వెళ్తున్నానని చెప్పి వెళ్లిన నర్సింలు. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సదాశివనగర్ ఎస్‌హెచ్ఓ పుష్పరాజ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మిస్సింగ్ అయిన నర్సింలు. ఆచూకీని గుర్తించగా, అతను అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువు వద్ద ఉన్నట్లు గుర్తించారు.వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. సుమారు ఏడు గంటల పాటు తీవ్రంగా గాలించగా నర్సింలు. మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని వెలికితీసేందుకు ఫైర్ సిబ్బందితో పాటు సదాశివనగర్ కు చెందిన గజ ఈతగాడు బెస్త లింగం, గ్రామస్తులు మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, బెస్త రాకేష్‌లు సహకరించారు.ఈ సందర్భంగా మృతదేహాన్ని వెలికితీసేందుకు కృషి చేసిన ఫైర్ సిబ్బంది ఎస్ఎఫ్ఓ రాజేష్, రమేష్, గజ ఈతగాడు బెస్త లింగం, గ్రామస్తులు మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, బెస్త రాకేష్‌లతో పాటు పోలీస్ సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.మృతుడు నర్సింలుకు భార్య సాయివెన్నెల, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇటీవలే చిన్న కుమార్తె సుబిక్షకు 21 రోజుల తొట్టె కార్యక్రమం నిర్వహించడంతో కుటుంబంలో విషాదం నెలకొంది.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, పోస్టుమార్టం నివేదిక వచ్చిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్. తెలిపారు.





ఎస్.ఐ ప్రిలిమినరీ రాత పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

పరీక్షా నిర్వాహకులతో అవగాహన కార్యక్రమం నిర్వహించిన : పోలీస్ కమీషనర్

బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 20:

నవంబర్ 29న (ఆదివారం) నిర్వహించబోయే ఎస్.ఐ పోస్టుల నియామక ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయిచైతన్య, ఐ.పి.యస్., తెలియజేశారు.ఈ సందర్భంగా నేడు నిజామాబాద్ పోలీస్ కార్యాలయం యందు మధ్యాహ్నం 2 గంటల కు తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్ మెంటు బోర్డు నియమావళి మేరకు పరీక్షా కేంద్రాల రీజినల్ కో ఆర్డినేటర్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ , ఎ.సి.పిలు , సి.ఐలు , ఎస్.హెచ్.ఓలు , ఎస్.ఐలకు “ అవగాహన కార్యక్రమం ” నిర్వహించి పరీక్ష సమయంలో సిబ్బంది మరియు విద్యార్థులు పాటించాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు.నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలో మొత్తం 6810 మంది అభ్యర్థులు ప్రిలిమినరీ రాత పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు.మొత్తం 20 పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందని , ఇందులో నిజామాబాద్ డివిజన్ పరిధిలో మొత్తం 20 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారని , ఈ పరీక్షలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తారని , అన్ని పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఫర్నిచర్ , గాలి , వెలుతురు , నీటి వసతి ఏర్పాటు చేయాలని , ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలకు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.రాత పరీక్షకు హాజరుఅయ్యే అభ్యర్థుల గుర్తింపు కొరకు బయోమెట్రిక్ పద్ధతిలో వేలిముద్రలు తీసుకోవడం జరుగుతుందని , ఇందుకు వీలుగా అభ్యర్థులు పరీక్ష సమయానికి ఒక గంట ముందుగానే (ఉదయం 9 గంటలకు) పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని , 9 గంటల నుండే అభ్యర్థులను పరీక్ష కేంద్రములోనికి అనుమతించడం జరుగుతుంది అని సూచించారు. 10 గంటల తర్వాత అభ్యర్థులకు 1 నిమిషము ఆలస్యం అయిన పరీక్ష కేంద్రములోనికి అనుమతించరని , అభ్యర్థులు తమ పరీక్ష కేంద్రము లను 1 రోజు ముందుగానే వచ్చి చూసుకోవాలని , మరుసటి రోజు పరీక్ష కేంద్రానికి రావడానికి సులువుగా ఉంటుందని అన్నారు. పరీక్షకు సంబంధించిన నిబంధనలు పూర్తిగా హాల్ టికెట్ లో పొందుపరిచి ఉంటాయని , అభ్యర్థులు ఒకటికి రెండు సార్లు హాల్ టికెట్ లోని నిబంధనలు చదువుకోవడం మరిచిపోవద్దని , పరీక్షా హాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ , ఇతర వస్తువులకు అనుమతి ఉండదని , చేతులకు గోరింటాకు ,మెహందీ వంటివి పెట్టుకోవడం వలన బయోమెట్రిక్ లో వేలి ముద్రలు సరిగ్గా వచ్చే అవకాశం ఉండదని, తద్వారా అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉంటుందని విషయాన్ని గ్రహించి పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు గోరింటాకు , మొహందీ వంటివి పెట్టుకోరాదని సూచించారు. అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రములోనికి అనుమతించరని , సెల్ ఫోన్లు , వాచులు మొదలగునవి ఎవ్వరూ తీసుకురాకూడదని తెలిపారు.ఇట్టి పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ (పాత సెక్షన్ 144 సి.ఆర్.పి.సి) అమలు ఉంటుందని అన్నారు. పరీక్షకు సంబంధించిన నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయబడతాయని తెలిపారు. ఎంపిక విధానం పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని





అభ్యర్థులు గుర్తించాలని , ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించే మోసగాళ్ళను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని , అటువంటి మోసగాళ్ళ సమాచారం పోలీసులకు తెలుపాలని అన్నారు. బస్టాండ్ వద్ద అభ్యర్థులకు పరీక్ష కేంద్రాల రూట్ మ్యాప్ గురించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తారని అన్నారు. ఈ రాత పరీక్ష పూర్తిగా రీజినల్ కో-ఆర్డినేటర్ (గిరిరాజ్ ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపాల్) శ్రీ పి. రామ్ మోహన్ రెడ్డి , పోలీస్ నోడల్ ఆఫీసర్ అదనపు డి.సి.పి (అడ్మిన్) శ్రీ ఎన్. శుభం ప్రకాష్ ల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని ఎవరికి ఎలాంటి సందేహాలు ఉన్నను వీరి దృష్టికి తీసుకువచ్చి , వారి సందేహాలు నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) శ్రీ ఎన్. శుభం ప్రకాష్ , నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ , ట్రాఫిక్ , సి.టి.సి , సి.సి.ఎస్ , సి.సి.ఆర్.బి ఎ.సి.పిలు శ్రీ ప్రకాష్ , శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి , శ్రీ శ్రీనివాస్ , శ్రీ మస్తాన్ అలీ , శ్రీ రాజశేఖర్ , శ్రీ నరేందర్ , శ్రీ శ్రీశైలం , శ్రీ గురు నాయుడు , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ శ్రీ మల్లేష్ , సి.ఐలు , ఎస్.హెచ్.ఓలు , ఎస్.ఐలు , ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీ శంకర్ , ఐ.టి సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏటీఎం కేంద్రాలే టార్గెట్.. అంతర్‌జిల్లా మోసగాడు అరెస్ట్!

అమాయకుల కార్డులు మార్చి
బ్యాంకు ఖాతాల నుంచి నగదు స్వాహా..
నాలుగు జిల్లాల్లో పలువురికి టోకరా
రూ.5,860 నగదు, ఆరు ఏటీఎం కార్డులు, మాస్క్,
దొంగిలించిన ద్విచక్ర వాహనం స్వాధీనం

కామారెడ్డి, ప్రతినిధినవంబర్ 20 (ప్రజాజ్యోతి)

ఏటీఎం కేంద్రాల వద్దకు నగదు డ్రా చేసుకునేందుకు వచ్చే అమాయక ప్రజలే లక్ష్యంగా చేసుకొని, వారి ఏటీఎం కార్డులను చాకచక్యంగా మార్చి బ్యాంకు ఖాతాల్లోని నగదును కాజేస్తున్న అంతర్‌జిల్లా మోసగాడిని కామారెడ్డి జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఏటీఎంలో నగదు డ్రా చేసేందుకు సహాయం చేస్తానంటూ నమ్మించి, బాధితుల పిన్ నంబర్లను తెలుసుకొని, వారి అసలు ఏటీఎం కార్డులను తన వద్ద ఉన్న ఇతర కార్డులతో మార్చి మోసాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో పలు నేరాలకు పాల్పడిన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుంచి నగదు, ఏటీఎం కార్డులు, మాస్క్, దొంగిలించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

మహిళను బెదిరించి రూ.17 వేల అపహరణ

రాజంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రానికి నగదు డ్రా చేసుకోవడానికి వచ్చిన మహిళను నిందితుడు లక్ష్యంగా చేసుకున్నాడు. ఏటీఎంలో పిన్ నంబర్ తప్పుగా నమోదు చేస్తున్నారని నమ్మించి ఆమెను మభ్యపెట్టేందుకు ప్రయత్నించాడు. ఆమె మోసపోకపోవడంతో ఏటీఎం కార్డు ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించి బలవంతంగా కార్డు తీసుకున్నాడు. అనంతరం ఆ కార్డు ద్వారా సుమారు రూ.17 వేల నగదును డ్రా చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు రాజంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదీ నిందితుడి మోసాల తీరు!జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ ఆధ్వర్యంలో, భిక్కనూరు ఎస్సై భువనేశ్వర్ పర్యవేక్షణలో ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. దర్యాప్తులో భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన గడ్డమీది రమేష్ (34), తండ్రి శివయ్య, వృత్తి డ్రైవర్‌గా గుర్తించారు.నిందితుడు గత కొన్నేళ్లుగా వివిధ ప్రాంతాల్లోని ఏటీఎం కేంద్రాల వద్దకు వచ్చే అమాయక ప్రజలను గమనిస్తూ మోసాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. నగదు డ్రా చేసేందుకు సహాయం చేస్తానని నమ్మించి వారి ఏటీఎం పిన్ నంబర్లను తెలుసుకునేవాడు. అనంతరం వారి అసలు కార్డులను తన వద్ద ఉన్న ఇతర ఏటీఎం కార్డులతో మార్చి ఇచ్చేవాడు. బాధితుల అసలు కార్డులు, పిన్ నంబర్లను ఉపయోగించి వారి బ్యాంకు ఖాతాల్లోని నగదును కాజేసేవాడు. అంతేకాకుండా రైల్వే స్టేషన్లు, బస్టాండ్ల వద్ద నిద్రిస్తున్న వ్యక్తుల వర్సుల నుంచి ఏటీఎం కార్డులను దొంగిలించి వాటిని కూడా నేరాలకు ఉపయోగించేవాడు.నాలుగు జిల్లాల్లో నేరాల చిట్టాపోలీసుల విచారణలో నిందితుడు కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో పలు ఏటీఎం మోసాలకు పాల్పడినట్లు వెల్లడైంది. నిజామాబాద్ వన్‌టౌన్, ఆర్మూర్ టౌన్, నర్సాపూర్, సంగారెడ్డి, మెదక్ టౌన్ పోలీస్‌స్టేషన్ల పరిధుల్లో నేరాలకు పాల్పడినట్లు గుర్తించారు.అంతేకాకుండా మెదక్ టౌన్ పరిధిలోని వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఒక హీరో గ్లామర్ ద్విచక్ర వాహనాన్ని దొంగిలించినట్లు, కౌడిపల్లి గ్రామంలో ఓ ఇంటి తాళం పగలగొట్టి నగదు అపహరించినట్లు విచారణలో వెలుగులోకి వచ్చింది. మరో ద్విచక్ర వాహనాన్ని ఏటీఎం మోసాల ద్వారా సంపాదించిన డబ్బుతో కొనుగోలు చేసి గ్రామ శివారులో దాచినట్లు పోలీసులు గుర్తించారు. గతంలోనూ పలు దొంగతనాలు, ఏటీఎం



మోసం కేసుల్లో అరెస్టయి జైలుకు వెళ్లి వచ్చినట్లు వెల్లడైంది.

భారీగా వస్తువుల స్వాధీనం

నిందితుడి వద్ద నుంచి రూ.5,860 నగదు, వివిధ వ్యక్తులకు చెందిన ఆరు ఎస్‌బీఐ ఏటీఎం కార్డులు, నేరాల సమయంలో ఉపయోగించిన నలుపు రంగు మాస్క్, మెదక్ టౌన్ పరిధిలో దొంగిలించిన నంబర్ ప్లేట్ లేని నీలం రంగు హీరో గ్లామర్ ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు భిక్కనూరు సర్కిల్ పోలీసు అధికారులు, సిబ్బంది నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించి, పంచుల సమక్షంలో వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిపై తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు.

పోలీసు బృందానికి అభినందనలు

ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడిని గుర్తించి అరెస్టు చేయడంలో కృషి చేసిన కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, భిక్కనూరు సీఐ, రాజంపేట ఎస్సై భువనేశ్వర్, బీబీపేట ఎస్సై నవీన్ చంద్రతో పాటు పోలీసు సిబ్బందిని డీఎస్పీ మధుసూదన్ ప్రత్యేకంగా అభినందించారు.

ఏటీఎం వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

ఏటీఎం కేంద్రాల్లో అపరిచిత వ్యక్తుల సహాయం తీసుకోవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఏటీఎం కార్డును ఇతరులకు ఇవ్వకూడదని, పిన్ నంబర్‌ను ఎవరికీ వెల్లడించకూడదని పోలీసులు ప్రజలకు సూచించారు. నగదు డ్రా చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

అత్యవసర సమయంలో అండగా.. సీఎం సహాయనిధి

- 5లక్షల విలువ చేసే ఎల్.ఓ.సి లెటర్ అందజేసిన ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి

సిరికొండ, ప్రజా జ్యోతి

నిరుపేదలకు అత్యవసర సమయంలో కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు.సిరికొండ మండలం తూంపల్లి గ్రామ పంచాయతి రావోజీ నాయక్ తాండా గ్రామానికి చెందిన బాదావత్ రమేష్‌అనారోగ్య సమస్యలతో.. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్ర చికిత్స నిమిత్తం రూ.5లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. దీంతో 5లక్షలకు సంబంధించి ఎల్.ఓ.సి లెటర్ ను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులతో పాటు పలువురు స్థానిక సర్పంచ్ గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, మహేందర్, సర్పంచ్ మొగిలాల్ తదితరులు పాల్గొన్నారు



మంత్రి సీతక్కను,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను సన్మానించిన మండల గౌడ సంఘం అధ్యక్షుడు

ముప్కాల్,(ప్రజా జ్యోతి) నవంబర్ 20:

ముప్కాల్ మండల కేంద్రంలోని వేంపల్లి గ్రామానికి చెందిన బత్తిని రాజేశ్వర్ గౌడ్ మండల గౌడ సంఘం అధ్యక్షుడు మంత్రి సీతక్కను,పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సత్కరించాడు.రాజేశ్వర్ గౌడ్ వేంపల్లి గ్రామంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా తన గౌడ కుల సంఘాన్ని కాపాడుకుంటూ వేంపల్లి గ్రామానికి పేరు ప్రఖ్యాతలతో గ్రామంలో అనేక సంక్షేమ పనులు నిర్వహిస్తూ తన మన అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు సాగుతూ వేంపల్లి గ్రామాన్ని ముందుకు నడిపిస్తున్నాడు. తన గౌడ కులాన్ని ఐక్యతగా చేస్తూ ముందుకు సాగుతున్నాడు.



జాతీయ స్థాయి మేజర్ లీగ్ బేస్‌బాల్ పోటీలలో పాల్గొన్న సత్యశోధక్ పాఠశాల జట్టు విద్యార్థులను అభిందించిన రూరల్ శాసన సభ్యులు శ్రీ ఆర్. భూపతి రెడ్డి

సిరికొండ, ప్రజా జ్యోతి

జాతీయ స్థాయి మేజర్ లీగ్ బేస్‌బాల్ కప్ ఇండియా--2026 పోటీలకు ఎంపికై, బెంగళూరులో జరిగిన పోటీలలో పాల్గొన్న సత్యశోధక్ పాఠశాల (కార్డినల్స్) విద్యార్థులను నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డా. ఆర్. భూపతి రెడ్డి శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ప్రత్యేక జ్ఞాపికలను, ప్రశంసపత్రాలు అందించి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని, విద్యార్థులు భవిష్యత్తులోనూ క్రీడారంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఎమ్మెల్యే అభినందనలు, ప్రోత్సాహం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ జట్టులో హర్షిత్, సతీష్, శివచరణ్, శ్రీరామ్, సాయి సృజన్, అభిరామ్, విశ్వక్ సేనా, విధ్వాన్, రిషివరుణ్ తేజ్, రిశ్విత్, పి. రిత్విక్, టి. రిత్విక్ సభ్యులుగా ఉన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ అధ్యక్షుడు తూంపల్లి మహేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి పొలసాని శ్రీనివాస్, డిచ్పల్లి పిఎసిఎస్ చైర్మన్ గౌడ్ రాంచందర్ గౌడ్ మాజీ కార్పొరేటర్ చాంగు భాయ్



మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్, అనికేత్ తదితరులు పాల్గొన్నారు.

పేర్కిట్‌లో ముస్లిం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు ఇవ్వాలని మంత్రికి వినతిపత్రం

ఆర్మూర్ ప్రజా జ్యోతి :

పేర్కిట్‌లో ముస్లిం మైనార్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరు చేయాలని మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. పేర్కిట్ మార్కజీ కమిటీ తంజీమ్-ఉల్-ముస్లిమీన్ ఆధ్వర్యంలో ఈ వినతి సమర్పించారు. మైనార్టీల సామాజిక, విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలకు హాల్ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిధులు మంజూరు చేయాలని కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అజీమ్ కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆసిఫ్, కార్యదర్శి మున్నీ మీర్ ఇనాయత్ అలీ, మాజీ ఎంపీటీసీ అబ్దుల్ నయీమ్, సభ్యులు హిక్మత్ అలీ, నజీర్, ఇబ్రహీం, ఎజాజ్, మొక్తియార్ తదితరులు పాల్గొన్నారు

సిరికొండ ఆదర్శ పాఠశాల జల సంరక్షణ ఆవశ్యకతపై అవగాహన సదస్సు

సిరికొండ, ప్రజా జ్యోతి

సిరికొండ మండల కేంద్రంలోని శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల ఉ జూనియర్ కళాశాలలో నీటి ప్రాముఖ్యత,జల సంరక్షణ ఆవశ్యకతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో జల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు జల సంరక్షణ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ... నీరే జీవనాధారమని, జలం లేనిదే జీవం లేదని, భూమిపై సమస్త జీవకోటి మనుగడకు నీరు అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు. ప్రకృతి మనకు అందించిన అమూల్యమైన సంపదల్లో నీరు అత్యంత విలువైనదని, ప్రతి నీటి బొట్టును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న జనాభా, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల మట్టాలు తగ్గిపోవడం వంటి పరిస్థితులు భవిష్యత్తులో నీటి సంక్షోభానికి దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.నీటిని పొదుపుగా వినియోగించడం, నీటి వృథాను అరికట్టడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, ఇంకుడు గుంతల నిర్మాణం, చెరువులు, కుంటలు వంటి సంప్రదాయ నీటి వనరులను పరిరక్షించడం ద్వారా జల సంపదను కాపాడుకోవచ్చని వివరించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే నీటి విలువను గుర్తించి, తమ ఇళ్లలో, పాఠశాలలో, పరిసర ప్రాంతాల్లో నీటిని వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకోవాలని, జల సంరక్షణకు రేపటి సమాజ నిర్మాతలుగా ముందుండాలని



పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి ఒక జల సంరక్షణ ప్రతినిధిగా మారి తన కుటుంబ సభ్యులకు, గ్రామ ప్రజలకు నీటి పొదుపుపై అవగాహన కల్పించాలని తెలిపారు. మనం నేడు నీటిని సంరక్షిస్తేనే భావితరాలకు నీటి భద్రతతో కూడిన భవిష్యత్తును అందించగలమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ నీటిని వృథా చేయబోమని, ప్రతి నీటి బొట్టును పొదుపు చేస్తామని, జల వనరులను పరిరక్షిస్తామని, సమాజంలో జల సంరక్షణపై చైతన్యం కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్ నగర్ హనుమాన్ ఆలయ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

(ప్రజా జ్యోతి, నందిపేట్):



రాజ్ నగర్ హనుమాన్ ఆలయ నూతన కమిటీని ఈరోజు ఏకాభిప్రాయంతో ఎన్నుకున్నారు. ఆలయ చైర్మన్‌గా నూకపల్లి శేఖర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా ఆరుట్ల రమేష్, క్యాషియర్‌గా అనంతల రాజు ఎన్నికయ్యారు. ఎన్నిక అనంతరం రాజ్ నగర్ వాసులు, సభ్యులంతా కలిసికట్టుగా ఉంటామని తెలిపారు. ఆలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని నూతన చైర్మన్ నూకపల్లి శేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు.

మంత్రి సీతక్కను,పిసిసి చీఫ్ మహేష్

కుమార్ గౌడ్ ను సత్కరించిన వినయ్ రెడ్డి

ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గోనే లహరి రఘు

ఆర్మూర్, (ప్రజా జ్యోతి) నవంబర్ 20 :

ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని పివిఆర్ భవన్ లో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి,నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీమతి దానసరి అనసూయ సీతక్క గారికి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి మరియు వారితోపాటు మున్సిపల్ చైర్పర్సన్ గోనె లహరి రఘు కౌన్సిలర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



డొంకేశ్వర్ శివారులో అడవి పంది మాంసం విక్రయిస్తున్న ముగ్గురి అరెస్ట్

నందిపేట్ (ప్రజా జ్యోతి)

డొంకేశ్వర్ శివారులో అడవి పందిని వేటాడి చంపి, దాని మాంసం విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అటవీ శాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. పోస్టుమార్టంలో అడవి పంది మాంసమని నిర్ధారణ కాగా, మాంసంతో పాటు ఎంహా శూ మోపెడ్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు నిర్మల్ జిల్లా ఓలా గ్రామానికి చెందినవారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసి శనివారం కోర్టులో హాజరుపరుస్తామని ఎఫ్‌ఆర్ఓ అరుణ్ కుమార్ తెలిపారు. వన్యప్రాణుల వేట, మాంసం విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సుధాకర్, బీట్ ఆఫీసర్ లింబాద్రి పాల్గొన్నారు.



ప్రజాస్వామ్య పరిరక్షణ

పాదయాత్రను విజయవంతం చేయాలి

ఈ నెల 23న ఇందూరులో భారీ బహిరంగ సభ.. బోధన్ నుంచి

పెద్దఎత్తున తరలిరావాలి: బీజేపీ నాయకులు

బోధన్:

ఈ నెల 23వ తేదీ సోమవారం ఇందూరులో నిర్వహించనున్న ప్రజాస్వామ్య పరిరక్షణ పాదయాత్రను విజయవంతం చేయడమే లక్ష్యంగా బోధన్ పట్టణంలోని ఎంపీఆర్ (వీ=) కార్యాలయంలో బీజేపీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి (వీ=) నాయకత్వంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కూలచారి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఈ నెల 23న ఇందూరులో నిర్వహించనున్న ప్రజాస్వామ్య పరిరక్షణ పాదయాత్రకు బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. పాదయాత్రతో పాటు నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు బోధన్ నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం మేడపాటి ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో సుమారు 100 మంది యువకులు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన యువకులకు నాయకులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రామచందర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంశీ గౌడ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వంశీ సింగ్, జిల్లా కార్యదర్శులు పిల్లి శ్రీకాంత్, రాధా, వివిధ మండలాల అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్, సరిన్, గంగాధర్, ఇంద్రకరణ్, సుదర్శన్, యోగేష్, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బోధన్ పట్టణంలో రేపు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం

బోధన్:

మూడవ శనివారం సబ్‌స్టేషన్ నిర్వహణ పనుల్లో భాగంగా నేడు బోధన్ పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది. 33/11 కేవీ బోధన్ సబ్‌స్టేషన్ పరిధిలోని పట్టణంలోని అన్ని కాలనీలకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.
సబ్‌స్టేషన్ నిర్వహణ పనుల దృష్ట్యా ఈ అంతరాయం ఉంటుందని బోధన్ టౌన్-1 ఏఈ నాయిని కృష్ణ ఒక ప్రకటనలో వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

జెడ్పీహెచ్ఎస్ గర్గుల్‌లో ఘనంగా స్వయం పాలన దినోత్సవం

ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు.. తరగతి గదుల్లో సందడి

బాధ్యతలు చేపట్టి బోధించిన విద్యార్థులు.. విద్యా వ్యవస్థపై అవగాహన

కామారెడ్డి రూరల్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో పాఠాలు బోధిస్తూ, పాఠశాల నిర్వహణ బాధ్యతలను చేపట్టి తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచన విధానం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే స్వయం పాలన దినోత్సవం ముఖ్య ఉద్దేశమని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.స్వయం పాలన దినోత్సవంలో భాగంగా విద్యార్థులు వివిధ తరగతులకు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిర్వహించే విధులను విద్యార్థులు స్వయంగా చేపట్టి విద్యా బోధన, క్రమశిక్షణ, పాఠశాల నిర్వహణ తదితర అంశాలను అనుభవపూర్వకంగా తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల స్థానంలో నిలబడి పాఠాలు చెప్పడం ద్వారా విద్యార్థులు తమలోని బోధనా నైపుణ్యాలను వెలికితీశారు.

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలకు వేదిక

స్వయం పాలన దినోత్సవం విద్యార్థులకు కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా, భవిష్యత్తులో సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి దోహదపడే కార్యక్రమమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పాఠశాల నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు, ఉపాధ్యాయుల బాధ్యతలు, విద్యార్థుల పట్ల చూపాల్సిన శ్రద్ధ వంటి అంశాలను విద్యార్థులు ప్రత్యక్షంగా



తెలుసుకునే అవకాశం కలిగింది. ఈ కార్యక్రమంతో విద్యార్థుల్లో ఉపాధ్యాయ వృత్తిపై గౌరవం పెరగడంతో పాటు, క్రమశిక్షణ, సమయపాలన, సహకార భావన, నాయకత్వ సామర్థ్యాలు మెరుగుపడతాయని తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని స్వయం పాలన దినోత్సవాన్ని విజయవంతం చేశారు. పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులకు వినూత్న అనుభూతిని అందించడంతో పాటు, చదువుతోపాటు జీవిత నైపుణ్యాలను నేర్చుకునేందుకు మంచి అవకాశంగా నిలిచింది.

సాలూరలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా రక్షణ..

ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

సాలూర:

మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని శుక్రవారం సాలూర గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పథకానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. కుటుంబంలో అనుకోని ఆపద ఎదురైనప్పుడు బాధిత కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సొక్కం లావణ్య రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మందర్న రవి, సీనియర్ నాయకులు ఇల్లెపు శంకర్, సొసైటీ మాజీ చైర్మన్ అల్లె జనార్ధన్, సొసైటీ చైర్మన్ అల్లె రమేష్, సొక్కం రవి, ఏఎంసీ డైరెక్టర్ లక్ష్మణ్ పటేల్, ఎంపీడీవో నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

బోధన్:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మ, వైస్ చైర్మన్ ఇలియాస్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, కౌన్సిలర్లు శరత్ రెడ్డి, అంకు దాము, లంక రవి, డబ్బు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రాముఖ్యతను వివరించారు. కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంలో ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రముఖుల కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఆర్మూర్ పట్టణ కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు

ముఖ్య అతిథులుగా మంత్రి సీతక్క పిసిసి మహేష్ కుమార్ గౌడ్ ఆర్మూర్

ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డి

ఆర్మూర్, (ప్రజా జ్యోతి) నవంబర్ 20 :

ఆర్మూర్ పట్టణం పెర్కిట్ చౌరస్తా వద్ద 4 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారితో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మరియు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ రెడ్డి గారితో కలిసి పాల్గొన్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్,జిల్లా ఉపాధ్యక్షులు,ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు,ఆర్మూర్ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్,మండలాల అధ్యక్షులు,గ్రామాల అధ్యక్షులు,కౌన్సిలర్లు, సర్పంచ్లు తదితర నాయకులు,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆర్మూర్లో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క,పీసీసీ చీప్ మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

ఆర్మూర్, (ప్రజా జ్యోతి) నవంబర్ 20:

ఆర్మూర్ పట్టణంలో 4 కోట్ల రూపాయలతో మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసిన గుండ్ల చెరువును మరియు మామిడిపల్లి లోని 1.43 కోట్ల రూపాయలతో నూతన పిహెచ్సి సెంటర్ ను అక్కడే నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారితో మరియు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ రెడ్డి గారితో కలిసి పాల్గొన్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు, ఆర్మూర్ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్,మండలాల అధ్యక్షులు,గ్రామాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచ్లు తదితర నాయకులు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967

ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభించిన ఎంపీడీవో అనంతరావు

ఇందల్వాయి(ప్రజా జ్యోతి) నవంబర్. 20

ఇందల్వాయి: ఇందిరమ్మ జయంతి సందర్భంగా పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ బీమా పథకాన్ని ఇందల్వాయి మండలంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో ఎంపీడీవో అనంతరావు ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎంపీడీవో అనంతరావు మాట్లాడుతూ పేద, నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సంక్షేమ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో నిర్వహించనున్న ఇందిరమ్మ బీమా పథక కార్యక్రమాన్ని గంగారం తండా గ్రామపంచాయతీలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబం ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్, ఉపసర్పంచ్ ధూమ, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



అత్యవసర సమయంలో అండగా.. సీఎం సహాయనిధి

- 5లక్షల విలువ చేసే ఎల్.ఓ.సి లెటర్ అందజేసిన ఎమ్మెల్యే కేటీఆర్..

ఇందల్వాయి నవంబర్ 20 ప్రజా జ్యోతి

ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన తొగరి కాశీరాం కళాజాతలో ఒక వ్యక్తిగా ఉంటున్న కొడుకు అనారోగ్యం వల్ల ఇటీవల అత్యవసర చికిత్స కొరకు కేటీఆర్ ను సంప్రదించగానిరుపేదలకు అత్యవసర సమయంలో కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని సిరిసిల్ల నియోజకవర్గ లిఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. ఇందల్వాయి మండల కేంద్రానికి చెందిన తొగరి కాశీరాం కుమారుడు వరుణ్ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కేటీఆర్ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద ఐదు లక్షల రూపాయల ఎల్ఓసిని శుక్రవారం అందించారు, అనారోగ్య సమస్యలతో.. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్ర చికిత్స నిమిత్తం రూ.5లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. దీంతో 5లక్షలకు సంబంధించి ఎల్.ఓ.సి లెటర్ ను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులతో పాటు పలువురు స్థానిక సర్పంచ్ గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, నిజాంబాద్ రూరల్ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాజిరెడ్డి జగన్ మోహన్, మండల అధ్యక్షులు గంగా దాస్, గంభీరావుపేట్ మాజీ ఎంపీపీ సముద్ర లింగాపూర్ సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ రాజారాం, తదితరులు పాల్గొన్నారు



రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆ గ్రామీణ వైద్య సేవకులు ఆర్ఎంపి పిఎంపి సమస్యలు

ఇందల్వాయి(ప్రజా జ్యోతి) నవంబర్. 20

ఇందల్వాయి మండల కేంద్రంలోని ఆర్ఎంపి పి.ఎం.పి
మన రాష్ట్రంలో గ్రామీణ వైద్య వ్యవస్థ ఆర్.ఎం.పి
పిఎంపి గ్రామీణ వైద్య సహాయకుల గురించి ప్రస్తుత
ప్రభుత్వం చట్టబద్ధమైన పరిధిలో ఆరోగ్య అవగాహన
శిక్షణ కార్యక్రమాల గురించి సార్ పై విషయాలు
సారంగా తమరితో మనవి చేయునది ఏమనగా సార్
గతంలో ఉమ్మడి రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు
అప్పుడు ముఖ్య మంత్రివర్యులు కీర్తిశేషులు డాక్టర్
రాజశేఖర్ రెడ్డి గారు తన పరిపాలన కాలంలో జీవోలు
వివరించి గ్రామీణ వైద్యులైన ఆర్.ఎం.పి పి.ఎం.పి లకు
ప్రభుత్వపరంగా వారికి శిక్షణ కార్యక్రమాలు
నిర్వహించారు దీనివలన మన ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న
గ్రామీణ వైద్యులు దాదాపుగా యాభై వేల వరకు ఉన్నారు
అట్టి వారిలో దాదాపుగా అధికభాగం శిక్షణ కార్యక్రమాలు
తీసుకున్నారు ఆయన మరణాంతరం అతి కార్యక్రమాలు
అన్ని ఆగిపోయాయి ఎలాంటి ప్రతిఫలం లేదు శిక్షకులకు
ఉపయోగం లేదు ప్రజలకు ఎలాంటి ప్రతిఫలం లేదు
సార్ అయితే ఇది ఒక టూకీగా చెప్పాలంటే ప్రస్తుతం
గ్రామీణ ప్రాంతాలలో గల గ్రామీణ వైద్య సహాయకులకు
సంబంధించి ప్రభుత్వం చట్టబద్ధమైన పరిధిలో వారందరికీ
ఆరోగ్య అవగాహన, ప్రమాద సంకేతాల గుర్తింపు,
అత్యవసర సహాయం, ఆసుపత్రికి రిఫరల్ వంటి
అంశాలపై శిక్షణా కార్యక్రమాలను పరిశీలించవచ్చు ఈ
కార్యక్రమం ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ
మార్గదర్శకత్వంలో, ప్రస్తుత చట్టాలు మరియు వైద్య
నిబంధనలకు అనుగుణంగా అమలు చేయాలి ఇట్టి
శిక్షణలో ఉండవలసిన అంశాలను సమగ్రంగా పరిశీలిస్తే
అవి ప్రాథమిక ఆరోగ్య అవగాహన

గర్భిణీలు చిన్నపిల్లలు వృద్ధుల ఆరోగ్య పరిరక్షణ

రక్తహీనత, బిపి షుగర్ మొదలగు వాటిపై పూర్తి
అవగాహన అత్యవసర ఆరోగ్య పరిస్థితిలను గుర్తించడం
సరియైన సమయంలో ప్రభుత్వ హాస్పిటల్స్ కి, పి ఎస్ సి
లకు రిఫరల్ చేయడం ప్రభుత్వ ఆరోగ్య పథకాలు,
వివరాలు 108, 112 వంటి అత్యవసర సేవల
వినియోగంపై అవగాహన ఇలాంటివన్నీ గ్రామీణ వైద్య
సేవలకు సంబంధించి ప్రభుత్వం చట్టబద్ధమైన పరిధిలో
ఆరోగ్య అవగాహన ప్రమాద సంకేతాలను గుర్తించి
అత్యవసర సహాయం సంబంధిత సరైన హాస్పిటల్ కో
రెఫరల్ చేయడంపై సమయానుకూల వైద్య సేవలు
చేయడం ఉండాలి

ప్రస్తుతం గ్రామీణ పరిస్థితి:::

గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు ఆరోగ్య సమస్యలు
వచ్చినప్పుడు సరియైన సమయంలో వైద్య సదుపాయాలు
పొందడం వ్యాధులపై అవగాహన కలిగి ఉండటం
అత్యవసర పరిస్థితుల్లో సరియైన హాస్పిటల్స్ను చేరడం
చాలా ముఖ్యం గ్రామీణ ఆరోగ్య సేవలో ఆశా వర్కర్లు,
అంగన్వాడీ సిబ్బంది, ఇతర ఆరోగ్య సిబ్బంది కార్యకర్తలు
ముఖ్యమైన పాత్ర వహిస్తున్నారు

ప్రతిపాదన:::

గ్రామీణ ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య అవగాహన
కల్పించడానికి ప్రాథమిక ఆరోగ్య సేవలు
మెరుగుపరచడానికి సంబంధిత ఆరోగ్య కార్యకర్తలకు
అట్లాగే గ్రామీణ వైద్య సేవకులకు ప్రభుత్వ ఆరోగ్యశాఖ
ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని
కోరుతున్నాము సార్ దీనివల్ల గ్రామీణ ఆరోగ్య పరిరక్షణ
శిక్షణ అవగాహన సమయాన్నికూల వైద్య సేవలు
సంపూర్ణంగా అందుతాయి వీటివల్ల ఇటు గ్రామీణ వైద్య
సహాయకులైన ఆర్.ఎం.పి పిఎంపి.లపై ఒక ఆజమాయిషి
ప్రభుత్వానికి సంబంధిత అధికారులకు చట్టబద్ధమైన



అజమాయేసి ఉంటుంది ఇట్టి శిక్షణ వల్ల సంబంధిత
వర్గాలకు సంపూర్ణమైన అవగాహన శిక్షణ కార్యక్రమాల
ద్వారా సరైన రీతిలో ప్రతిస్పందించే గుణం ఏర్పడుతుంది
వారికంటూ ఒక స్వయం పోషక ఉద్యోగం
కల్పించబడుతుంది వారు ప్రభుత్వం యొక్క సంపూర్ణ
ఆదిపత్యంలో ఉంటారు అట్లాగే రాష్ట్రంలో అన్ని
గ్రామాలకు సరియైన రీతిలో ప్రజలకు కావలసిన
అత్యవసర వైద్య సేవలు ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ
అందించగలుగుతుంది కావున పెట్టి రెండు విషయాలపై
ప్రభుత్వం దృష్టి పెట్టి సరి అయిన కార్యక్రమాలు
కొనసాగించవచ్చు కావున ప్రభుత్వం చట్టబద్ధమైన
పరిధిలో వారందరికీ ఆరోగ్య సేవలు, శిక్షణ
కార్యక్రమాలు కొనసాగించవలసిందిగా
విన్నవించుకుంటున్నాను

రాష్ట్రంలోని ప్రతి పంచాయతీకి ఒక గ్రంథాలయం ఏర్పాటు

ప్రతి గ్రామంలో ఓ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలన్న మాజీ సర్పంచ్

ఇందల్వాయి (ప్రజా జ్యోతి) నవంబర్. 20

ఇందల్వాయి మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ ప్రతి
గ్రామంలో ఓ గ్రంథాలని ఏర్పాటు చేయాలని
రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు కచ్చితంగా గ్రంథాలయం
ఏర్పాటు గురించి సార్ పై విషయాన్ని సారంగా తమరితో
మనవి చేయునది ఏమనగా మన రాష్ట్రంలో 33 జిల్లాలు
ఉన్నాయి దాదాపుగా 12,760 వరకు గ్రామాలు ఉన్నాయి
గ్రంథాలయం లేని అన్ని గ్రామాలలో ఒక గ్రంథాలయం
ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను
గ్రంథాలయం యొక్క ఆవశ్యకత ఏమిటో మీకు తెలిసిందే
సార్ మన రాష్ట్రంలో గల గ్రామీణ విద్యార్థులకు
పాఠ్యపుస్తకాలు అదనంగా విజ్ఞాన పుస్తకాలు పోటీ
పరీక్షలకు సంబంధించిన అన్ని రకాల సమాచార
పుస్తకాలు లభించును గ్రామీణ యువతకు ముఖ్యంగా
ఉద్యోగ సమాచారం నైపుణ్యాభివృద్ధి పోటీ పరీక్షలకు
సమాచారం అన్ని రకాల పుస్తకాలు గ్రంథాలయంలో
లభిస్తాయి దీని ద్వారా వారు వైజ్ఞానికంగా అభివృద్ధి
చెందుతారు వారి అవగాహన వల్ల వారు కోరుకున్న
ఉద్యోగాలు సాధించుకోగలుగుతారు
గ్రామాలలో గ్రంథాలయం ఉండటం వల్ల ముఖ్యంగ
చదువుకునే ఆశతో గల గ్రామీణ యువతి ఆడపిల్లలు
ముఖ్యంగా వారికి సురక్షితమైన అభ్యాస వాతావరణం
సరైన రంగాలలో పుస్తకాలు గ్రంథాలు లభిస్తాయి
గ్రామీణ రైతులు వ్యవసాయదారులకు ఆధునిక
వ్యవసాయ పద్ధతులు వ్యవసాయ రంగాలపై గల ప్రభుత్వ
పథకాలు యొక్క సమాచారం సంపూర్ణంగా లభిస్తుంది
దీని ద్వారా గ్రామీణ వ్యవసాయదారులకు చాలా
లాభదాయకంగా ఉంటుంది గ్రామాలలో గల వయసు
రిత్యా పెద్దవారైన వృద్ధులకు రోజువారి దినపత్రికలు
ఆరోగ్య సమాచార పుస్తకాలు గ్రంథాలు సామాజిక
అవగాహన గల పుస్తకాలు లభిస్తాయి
గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు వల్ల సమస్త గ్రామ
ప్రజలందరికీ ఎన్నో రకాలుగా లాభాలు ఉంటాయి
అట్లాగే ఒక ముఖ్య విషయం సార్ మన రాష్ట్రంలో గల
అన్ని గ్రామాల నుండి ప్రభుత్వం జిపి పన్ను వసూలు
చేస్తుంది అట్టిపన్నులలో ప్రతి ఇంటి నుండి కచ్చితంగా
లైబ్రరీ పన్ను/లైబ్రరీ సెస్ వసూలు చేస్తుంది ఇలా
వాసులైన గ్రామీణ గ్రంథాలయ పన్ను మన
రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి వసూలు అయిన
పన్ను ఎంత అవుతుందో ప్రభుత్వాధికారులకు
ప్రభుత్వానికి తెలుసు అట్టి పన్ను వినియోగం అవుతుందో
ప్రభుత్వం సవివరంగా ఆలోచించాలి కావున ప్రభుత్వం
రాష్ట్రంలో గల గ్రంథాలయం లేని అన్ని గ్రామాలకు



కచ్చితంగా గ్రంథాలయం ఏర్పాటు చేయాలని
మనస్ఫూర్తిగా మన టిఐఎస్సి ద్వారా మన ప్రభుత్వానికి
తెలియ చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాను

సుందరయ్య రాజీనామా ఎందుకు -రణదీవేతో వచ్చిన గొడవేంటి

పుచ్చలపల్లి సుందరయ్య.. పరిచయం అక్కర్లేని పేరు. పొగడ్తలకీ, భుజకీర్తులకీ పొంగిపోని మనీషి. తిండీ తిప్పలకు కటకటలాడే కూలీనాలీకి గొంతుక. అలో రామచంద్రా అంటూ అల్లాడే బడుగు బలహీనవర్గాలకు అండాదండ. ఎర్రజెండా అంటే పీక్కోసుకునే వారి ముద్దుబిడ్డ. అందరూ పిలుచుకునే పేరు సుందరయ్య. పార్టీ వర్గాలకు పీఎస్. మార్క్సిజం పొడగిట్టని వాళ్లకు కమ్యూనిస్టు గాంధీ. పుట్టింది- ప్రపంచవ్యాప్తంగా ఎర్రజెండా ఎగిసిపడే మేడే నాడు. 72 ఏళ్ల బతుకులో- తెలివిడి వచ్చిందగ్గర్నుంచీ తన కోసం కాకుండా పరుల కోసం- అర్ధశతాబ్దానికిపైగా పరితపించి 1985 మే 19న ఎర్రజెండాను చుట్టుకుని అరమరికలు లేని అధోజగత్ ను దేవులాడుకుంటూ వెళ్లిపోయారు. అనేకానేక చారిత్రక సంఘటనల రూపశిల్పి. సమాజ మూల మలుపులకు ప్రత్యక్ష సాక్షి. ప్రత్యేక వ్యక్తిత్వాన్ని వదులుకుని సమష్టి వ్యక్తిత్వాన్ని అలవరచుకున్న వారు. కల్లోల సంధ్యలో సంఘర్షణ పడిన వారు. సరిగ్గా ఆయన వర్ధంతి నాడే నా చేతికో పుస్తకం అందింది. దాని పేరే సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శికి, పాలిట్ బ్యూరో సభ్యత్వానికి నా రాజీనామా.

...

గుర్రం విజయకుమార్. సీపీఐ ఎంఎల్ నాయకుడు. సిద్ధాంతం చదివిన వారు. ఆయన నాకీ పుస్తకం ఇమ్మన్నారంటూ- ఆయన మిత్రుడు, నాకూ పరిచయమున్న- ముప్పాళ్ల భార్గవ శ్రీ ఫోన్ చేశారు. విజయవాడ ఏలూరురోడ్డులోని విశాలాంధ్రలో ఇవ్వండి నేను తీసుకుంటానని చెప్పా. అనుకున్నట్టే ఆయన అక్కడిచ్చిన పుస్తకాన్ని ఆ సాయంత్రం తెచ్చుకున్నా. సుందరయ్య వర్ధంతినాడే ఈ పుస్తకం నా చేతికందడం కాకతాళీయమే కావొచ్చు కానీ గుర్రం విజయ్ కుమార్ నాకు ఎందుకిమ్మన్నారో తెలియదు. కమ్యూనిజమంటే మోజే తప్ప చదివింది తక్కువ. వృత్తిధర్మంలో భాగంగా చాలా ఏళ్లపాటు కమ్యూనిస్టు పార్టీల వార్తలు రాశా. బహుశా అదే కారణమై ఉండొచ్చు. పార్టీ అంతర్గత వ్యవహారాలు, కుమ్ములాటలు, రాజీనామాలాంటి వార్తలంటే పత్రికలకు, విలేఖర్లకు మక్కువెక్కువ. చాలా సందర్భాలలో నేనూ అలాంటి తుంటరి వార్తలు రాసి కొందరి చీవాట్లు, మరికొందరి మెచ్చుకోళ్లు పొందా. అది కూడా కారణమేమో. ఏమైతేనేం, డబ్బులు ఎవరికీ ఊరికే రావన్న యాడ్ కి భిన్నంగా ఈ పుస్తకం నాకు ఉద్దరగానే దక్కింది.

.....

1970-1980ల మధ్యకాలం.. దేశానికి గడ్డుకాలం. రైతాంగ పోరాటాలు, ఎత్తుగడల పంథాలు సన్నగిల్లాయి. అధికారమే సర్వస్వమైంది. కాంగ్రెస్ కు పోటీ కమ్యూనిస్టులనే భావన సడలింది. మతమంటూ శివాలెత్తినోళ్లు ఓ పక్క, మితిమీరిన దేశభక్తులొకపక్క, ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ పెట్టింది. తిట్టినోళ్లందర్నీ ఈడ్చిఈడ్చి కొట్టింది. గొంతెత్తితే పీకమీద కాలేసి తొక్కినంత పన్జేసింది. జైళ్లు నిండాయి. కీచు గొంతుకలు తప్ప పెద్ద నోళ్లు మూతపడ్డాయి. ఆ ఎమర్జెన్సీ కమ్యూనిస్టుల్లోనూ కలతలు రేపింది. కక్కా, మింగాలేకుండా చేసింది. మితవాదుల సదుగులిరిగాయని సంతోషపడాలో జనశక్తుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఉడిగాయని బాధపడాలో తెలియని సందర్భం.

1975 ఆగస్టు 22... రాజీనామాపై..

ఈ తేదీకి ముందే అంటే 1975 జూన్ లోనో జూలైలోనో పుచ్చలపల్లి సుందరయ్య సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శికి, పాలిట్ బ్యూరో సభ్యత్వానికి రాజీనామా చేశారు. 1975 ఆగస్టు 8న ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చిందో సుదీర్ఘంగా వివరించారు. అందుకే ఈ పుస్తకం 128 పేజీలైంది. ఎవరెవరితో ఏయే విషయాలపై ఘర్షణ పడాల్సి వచ్చిందో, ఎందుకు పడాల్సివచ్చిందో రాశారు. అయితే ఇవన్నీ దేశాన్ని ఎలా నడపాలనే దానిపై అభిప్రాయభేదాలే తప్ప సొంత ఆస్తుల కోసమో పదవుల కోసమో వచ్చినవి కావు. మొత్తం పది అంశాలపై సుందరయ్యకి పాలిట్ బ్యూరోతో, కేంద్రకమిటీతో తేడాలున్నట్టు తేల్తుంది. చదవాలనుకునే వారికి వీలుగా ఈ వివరణలుంటాయి. మాకినేని బసవపున్నయ్య అప్పటికే పాలిట్ బ్యూరోను వదిలేసి విజయవాడ వచ్చారు. మరో పాలిట్ బ్యూరో సభ్యుడు రామమూర్తి రాజీనామా చేశారు. బీటీ రణదీవేతో సుందరయ్యకు ఘర్షణ ఉంది. పార్టీలో మనసిప్పి మాట్లాడుకునే స్థితి లేదు. రాజకీయ, నిర్మాణ సమస్యలపై ఒకే మాట మీదుండే పాలిట్ బ్యూరోలో, కేంద్ర కమిటీలో బలం లేకుండా పోయింది. దీంతో సుందరయ్యను ఒంటరితనం వెంటాడింది. వాటన్నింటి ఫలితమే రాజీనామా అంటూ సుందరయ్య రాసుకొచ్చారు.

సుందరయ్య ఏమన్నారంటే...

ఆయన ఏమన్నారంటే..." అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా పోరాటడమనే పేరిట సామ్రాజ్యవాద అనుకూల, అర్ధ సైనిక ఫాసిస్టు ఆర్.ఎస్.ఎస్. గుండెకాయగా ఉండే జనసంఘ్ తో సమష్టి పోరాటాలకు అనుకూలంగా కేంద్ర కమిటీ మెజారిటీ తీర్మానించింది. అది మన పార్టీకీ, ఇటు దేశంలోనూ, విదేశాల్లో ఉండే ప్రజాస్వామిక సమూహాలలో నష్టదాయకమని, సామ్రాజ్యవాద వ్యతిరేక సోషలిస్టు శక్తులు వేరుపడడానికి దారి తీస్తుందని భావిస్తున్నా... "

"మనం ఒక విప్లవకర పార్టీగా, కార్మికవర్గ పార్టీగా మార్క్సిజం లెనినిజం పునాదిగా ఉన్న మన పార్టీ నిజమైన విప్లవకర పార్టీని నిర్మించే కర్తవ్యాన్ని తీవ్రంగా చేపట్టడం లేదని భావిస్తున్నా"

"పాలిట్ బ్యూరోను ఐక్యపరచలేక పోతున్నా. అనేక సమస్యలపై అంగీకరించలేకపోతున్నా. అందువల్ల నేను పార్టీ, ప్రజా ఉద్యమాల పురోగతికి అడ్డం కావడం లేదు గదా అని రెండేళ్లుగా ఆలోచించి" రాజీనామా నిర్ణయానికి వచ్చారు.

ఎంత మానసిక క్షోభపడి ఉంటారో...సొంతబిడ్డలా సాకి సంతరించి జవసత్వాలను కూడబెట్టిన పార్టీ పదవులకు రాజీనామా చేయడానికి ముందు ఆయనెంత మానసిక క్షోభ పడి ఉంటారో ఊహించవచ్చు. గత్యంతరం లేని స్థితిలోనే ఆయన ఈ నిర్ణయానికి వచ్చి ఉండవచ్చు. ఆ రాజీనామా పత్రం ఊళ్లలోని కార్యకర్తల వరకు వెళ్లాలని, అందరూ చదవాలని, మాట్లాడాలని కోరుకున్నారు.